# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 548 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :మంగళవారం 03 జూన్ 2025

DIGITAL EDITION


# కోటీశ్వరులుగా ఆడబిడ్డలు..



ప్రజా గొంతుక డెస్క్ పరేడ్ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడిచినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. అందుకే ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారు'కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలనే ఉక్కు సంకల్పం తీసుకున్నాం. మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇందిరా మహిళా శక్తి మిషన్ పాలసీని ఆవిష్కరించుకున్నాం. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో తొలి ఏడాదిలోనే రూ.21వేల కోట్లు సున్నా వడ్డీ రుణాలను పంపిణీ చేశాం. అదానీ, అంబానీలతో పోటీ పడేలామహిళా స్వయం సహాయక సంఘాలతో సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయించాం. పెట్రోల్ బంకులు, పాఠశాలల నిర్వహణ, యూనిఫాంల కుట్టుపనితో పాటు మహిళా శక్తి క్యాంటీన్లను నిర్వహించేలా మహిళలను ప్రోత్సహిస్తున్నాం. వారి ఉత్పత్తులను విక్రయించేందుకు హైటెక్ సిటీ పక్కన శిల్పారామంలో 100 ఇందిరా మహిళా శక్తి స్టాళ్లను ఏర్పాటు చేశాం.ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం, ఆ బస్సులకు వారిని యజమానులుగా మార్చే కార్యక్రమాలను చేపట్టాం. మహిళా సంఘాల ద్వారా 600 బస్సులు కొనుగోలు చేయించి.. ఆర్టీసీకి అద్దెకు ఇవ్వాలని చూస్తున్నాం. ఇప్పటికే 150 బస్సులను వారికి అందజేసి రాష్ట్ర ఆర్థిక నిర్మాణంలో మహిళలను భాగస్వాములను చేస్తున్నాం. మహాలక్ష్మి పథకం ద్వారా రూ.500లకే వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నాం. స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు క్యూ ఆర్ కోడ్ తో కూడిన ప్రత్యేక కార్డులు అందజేయాలని నిర్ణయించాం. వారికి ప్రతీ సంవత్సరం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి హెల్త్ ప్రొఫైల్ వివరాలతో పాటు పూర్తి వివరాలను ఆ కార్డులో పొందుపరుస్తాం అని తెలియజేశారు.

# వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరణ



ప్రజా గొంతుక డెస్క్ వై. యస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం వెన్నుపోటు దినం కార్యక్రమం పై సమావేశం జరిగింది. పార్లమెంట్ పరిశీలకులు పోతిన మహేష్, జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు పాల్గొని పార్టీ శ్రేణులతో కలిసి పోస్టర్ ఆవిష్కరించారు.ప్రజా వ్యతిరేక పాలనపై వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరు సమన్వయంతో ఈనెల 4న జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# కొత్త గనులు వస్తే సింగరేణికి భవిష్యత్తు

ప్రజా గొంతుక డెస్క్ చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి.మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి సంస్థ అని.. గత పదేండ్ల కాలంలో బొగ్గు గనులు ఒక్కొక్కటిగా మూతపడుతుండడంతో కార్మిక శాతం తగ్గిందని అన్నారు. లక్ష ఉద్యోగులున్న సింగరేణిలో ప్రస్తుతం నలభై వేలమంది కార్మికులు ఉన్నారని.. కొత్త గనులు వస్తేనే సింగరేణికి భవిష్యత్తు ఉంటుందని అన్నారు వివేక్ వెంకటస్వామి.కాకా వెంకటస్వామి పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి, కార్మికుల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసేవారని అన్నారు. సింగరేణి కార్మికులకు పెన్షన్ ఫండ్ ప్రపోజల్ తీసుకువచ్చి ఇంప్లిమెంటేషన్ చేపించింది స్వర్గీయ కాకా వెంకటస్వామి అని అన్నారు




# రేవంత్ నిరూపిస్తే నేను రాజీనామా చేస్తా

ప్రజా గొంతుక డెస్క్ సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు సవాలు విసిరారు. రూ.21 వేల కోట్ల వడ్డీలేని రుణాలను మహిళలకు ఇచ్చినట్లు ఆధారం చూపిస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఛాలెంజ్ చేశారు.అలాగే బీఆర్ఎస్ ఏ పార్టీతో పొత్తు పెట్టుకోబోదని.. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒంటరిగానే పోటీచేస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎన్నికలు జరిగితే వంద సీట్లతో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.




# కాంగ్రెస్, బీఆర్ఎస్ తెలంగాణకు పట్టిన శని

ప్రజా గొంతుక డెస్క్ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ రెండు పార్టీలు తెలంగాణను నిలువునా దోపిడీ చేస్తున్నాయని, ప్రజలు తెలంగాణను రక్షించుకునేందుకు సన్నద్ధం కావాలని అన్నారు. తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి అంకతభావంతో పనిచేస్తామని, ప్రజలకు ఇచ్చిన మాటమీద నిలబడుతామని చెప్పారు.తెలంగాణ ప్రజలు కేసీఆర్ పీడను వదిలించుకొని, ప్రజలు మరో పీడను తగిలించుకున్నారని కిషన్ రెడ్డి తెలిపారు. అ.తెలంగాణ పోరాటం ప్రపంచ చరిత్రలో లిఖించదగ్గ పోరాటమని కిషన్ రెడ్డి అన్నారు.





# నోటీస్ కాదు.. నన్ను సస్పెండ్ చేయండి

ప్రజా గొంతుక డెస్క్ స్పందించిన రాజాసింగ్.. ' మీడియాలో ఒక వార్త నడుస్తుంది, రాజాసింగ్‌కు నోటీస్ ఇవ్వడానికి పార్టీ ప్లాన్ చేస్తోందనే చర్చ తెరపైకి వచ్చింది. ఒకవేళ అదే నిజమైతే నోటీస్ కాదు.. ఏకంగా నన్ను సస్పెండ్ చేయండి' అంటూ రాజాసింగ్ సంచలన ప్రకటన చేశారు. ఒకవేళ నన్ను సస్పెండ్ చేస్తే అప్పుడు అందరి జాతకం బయటపెడతా. ఎవరి వల్ల పార్టీకి నష్టం జరిగింది అనే నిజం చెప్పి అందరి జాతకం ప్రజలు ముందు పెడతా' అని రాజాసింగ్ పేర్కొన్నారు.





# ప్రాణ ప్రతిష్టకు ముస్తాబైన శ్రీ గురు పీఠం.

## భారీ ఏర్పాట్లను చేసిన ఆలయ ట్రస్ట్ చైర్మన్, సభ్యులు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూన్ 2 : మెదక్ జిల్లా. శివంపేట మండలం, గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ గురు పీఠం ఆలయ ప్రారంభోత్సవానికి సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసిన శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు జూన్ 3, 4,5 తేదీలలో శ్రీ దత్తాత్రేయ స్వామి, శ్రీ షిరిడి సాయిబాబా దివ్యమూర్తుల ప్రాణ ప్రతిష్టకు ఏర్పాట్లు ముమ్మరం చేయడం జరిగింది. కోట్ల విలువైన 18 గుంటల సొంత భూమిని కేటాయించిన హైకోర్టు న్యాయవాది జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతులు,దాతల సహకారంతో 2 కోట్ల 60 లక్షలుతో నిర్మాణం. నేటి కలియుగంలో భక్తి మార్గాల్లో, సేవా మార్గమేతో ప్రజలందరూ ధర్మంతో,న్యాయంతో, జీవనం కొనసాగించాలని ఆధ్యాత్మిక క్షేత్రంగా శ్రీ గురు పీఠం, ఏర్పడుతుందన్నారు. శ్రీశ్రీశ్రీ విశ్వయోగి విశ్వంజి మహారాజ్ విశ్వరూపీఠం విశ్వ నగరం గుంటూరు దివ్య ఆశీస్సులతో కరములచే ఆలయ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించబడుతుంది. మండలంలోని, జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని శ్రీ గురు పీఠం ట్రస్ట్ చైర్మన్ సభ్యులు కోరడం జరిగింది.



# విత్తనాలు,ఎరువుల దుకాణాలలో తనిఖీలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జూన్ 02 :మెదక్ జిల్లా.శివంపేట మండలంలోని విత్తనాలు మరియు ఎరువుల దుకాణాలల్లో శివంపేట మండల వ్యవసాయ అధికారి లావణ్య, మండల ఎస్ఐ మధుకర్ టాస్క్ ఫోర్స్ టీమ్ తనిఖీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విత్తనాల వాటి నాణ్యత రికార్డులు పరిశీలించారు. దుకాణాల యజమానులు కచ్చితంగా లైసెన్స్ కలిగి ఉండాలని, నాణ్యమైన విత్తనాలు విక్రయించాలని తెలియచేశారు. విక్రయాలలో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు



# ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలిసాం

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆశీర్వాదం తీసుకున్న విద్యార్థిని విద్యార్థులు

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(బిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం మన్సాన్పల్లిలో శ్రీవివేకానంద విద్యాలయ పాఠశాల లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు... ఈ యొక్క కార్యక్రమం లో మొదటగా ఈ పాఠశాలను నిర్మించిన మనసనపల్లి వాస్తవ్యులు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సామ ధన్వల్ రెడ్డిని ఘనంగా సత్కరించడం జరిగింది... అలాగే ఆ పాఠశాల లో వివిధ తరగతుల కు పాఠాలు బోధించిన టీచర్ లకు(రాజు రెడ్డి,ముత్యం, పాండు, బాల కృష్ణ,శేఖర్ రెడ్డి, శంకర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, రాము నాయక్,విజయ, రజితలకు ) కూడా సన్మానించడం జరిగింది ..ఇందులో బాగంగా చిన్న పెద్ద తరగతుల పాఠశాల విద్యార్థుల పూర్తి సహకారం తో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు... శ్రీ వివేకానంద విద్యాలయ మనసనపల్లి ఎక్స్ రోడ్డు... విద్యార్థిని విద్యార్థులు... ప్రధానోపాధ్యాయులోని ఘనంగా సన్మానించి అనంతరం విద్యార్థులు ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది





## సహకార సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జూన్ 2 :మెదక్ జిల్లా. మండల కేంద్రమైన శివంపేటలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద జాతీయ జెండాను సంఘం వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యాలయ సీఈవో మధు, సిబ్బంది, సంఘం డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

### జాతీయ జెండాను ఎగురవేసిన మండల అధ్యక్షుడు రాజా రమణా గౌడ్.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూన్ 02:మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మహాత్మ గాంధీ విగ్రహం వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఎగరవేసిన మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కే.చంద్రశేఖర రావు నేతృత్వంలో అనేక సభలు, సమావేశాలు ధర్నాలు, రాస్తారోకాలను 60 సంవత్సరాల తెలంగాణ ప్రజల కలను సహకారం చేసినటువంటి నాయకుడు కేసీఆర్ అని కొనియాడిన మండల పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ముద్దగాళ్ల లక్ష్మీ నరసయ్య, దొంతి గ్రామ శాఖ అధ్యక్షులు చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా,తాజా మాజీ ఉప సర్పంచ్ పద్మ వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ బాసంపల్లి రామాగౌడ్,తాజా మాజీ వార్డ్ సభ్యులు వంజరి కొండల్, బాసంపల్లి పోచ గౌడ్,పంబాల సంతోష్ పిఎంజి యువసేన సభ్యులు మరియు వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరిగి ప్రాంతాలలో భూకబ్జా ఆరోపానాలను అన్ని దర్యాప్తు చేయాలని డిమాండ్

### కె ఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి



ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి (విజయ్ కుమార్) పరిగి నియోజకవర్గ, చేసిన దురాగతలకు మైనింగ్ గనుల శాఖ తీసుకున్న చర్యకు నేను మద్దతు ఇస్తున్నానని అలాగే, రకొండ మోత్కూరు మరియు దోమ మండలంలోని ఇతర ప్రాంతాలలోని అన్ని భూకబ్జా ఆరోపణలను దర్యాప్తు చేయాలని అధికారులు కోరుతున్నాను అని కె ఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ రెడ్డి అన్నారు, పరిగి నియోజకవర్గ పలు గ్రామాలలో జరుగుతున్నటువంటి మైనింగ్ పై కూడా అధికారులు నిష్పక్షపాతంగా ఇలాగే ప్రతి ఒక్కరిపై దర్యాప్తు చేయాలని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను అభ్యర్థిస్తున్నారు,అని కె ఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి ఆరోపించారు, ఈ సందర్భంగా వారు ఒక ప్రకటనలో ఈ విధంగా తెలుపుతూ, దీంతోపాటు కుల్కచర్ల మండలంలో మరియు పరిగి నియోజకవర్గ పుదూరు మండలంలోని మైనింగ్ పై కూడా అధికారులు నిష్పాక్షిక పతంగా ఇలాగే దర్యాప్తు చేయాలని వారిపై కూడా కఠిన చర్యలు తీసుకొని అధికారులను అభ్యర్థిస్తున్నానని బీసీ పక్షంలో పరిగి మరియు పూదూరు మండలంలో అక్రమ మైనింగ్ పై నేను త్వరలో ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని కూడా దాఖలు చేస్తానని ఒక ప్రకటనలో ఈ విధంగా తెలియజేస్తున్నానని పేర్కొన్నారు.



## గోపరాజుపల్లి లో గ్రామపంచాయతీలో జెండా ఎగురవేసిన పంచాయతీ కార్యదర్శి నవనీత

వలిగొండ జూన్ 2 ప్రజా గొంతుక ప్రతినిధి.వలిగొండ మండలంలోని గోపరాజు పల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో పంచాయతీ కార్యదర్శి నవనీత సోమవారం రాష్ట్ర అవిర్భావ వేడుకలను జెండా ఎగరవేసి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి నవనీత మాట్లాడుతూ ఎందరో త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం అని ఆమె కొనియాడారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఉపాధ్యాయురాలు గ్రామపంచాయతీ కారోబార్ వనం జనార్ధన్ అంగన్వాడీ టీచర్ మన్నెమ్మ ఆశా వర్కర్ నీరజ గ్రామ ప్రజలు పుర్ర సిబ్బంది వెంకటేశం లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సుష్మాస్వరాజ్ వల్లే సాధ్యమైంది

## మండల బీజేపీ అధ్యక్షులు గుడాల వెంకటేష్ ముదిరాజ్

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): 11వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బీజేపీ మండల పార్టీ కార్యలయంలో బీజేపీ మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ తొలి దశలో 1969లో ప్రారంభమైన తెలంగాణ ఉద్యమం అనేకమంది ప్రాణ త్యాగాల వల్ల 2014లో తెలంగాణ రాష్ట్రము ఏర్పాటయిందని అన్నారు.ఈ దశలో అనేకమంది ప్రాణ త్యాగాలు చేసుకున్నారు, ఆనాటి ప్రభుత్వం కాంగ్రెస్ తెలంగాణ ప్రజలను నమ్మించి ప్రతిసారి గొంతు కోసిందని హెద్దేవా చేశారు.ఆ సమయంలో భారత పార్లమెంట్లో తెలంగాణకు మద్దతు తెలిపే విషయంలో భారతీయ జనతా పార్టీ నాయకురాలు తెలంగాణ చిన్నమ్మ సుష్మాస్వరాజ్ పార్లమెంట్లోని సభ్యులందరినీ ఒప్పించి నాడు తెలంగాణకు మద్దతు తెలపడంలో ప్రముఖ పాత్ర పోషించారు.ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు ఆమెను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్,బిజెపి సీనియర్ నాయకులు చంద్రలింగం,బీజేపీ ప్రధాన కార్యదర్శి పెరుమల వెంకటేష్,బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు మహేష్,గిరిజన మోర్చా అధ్యక్షులు మహేష్,ఉపాధ్యాక్షులు కొండా అంజి,బైరం నరేష్, తదితరులు పాల్గొన్నారు.





## భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలేమల్లయ్య మర్రిగూడ. ). మండల అధ్యక్షులు పాత్లావత్ రాజేందర్ నాయక్.లి తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలు. అనేవి తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు పూర్తయి 13 సంవత్సరంలోకి అడుగుపెట్టిన చారిత్రక సందర్భంగా నిర్వహించిన ఉత్సవాలు. 2025 జూన్ 2వ తేదీ తెలంగాణ చరిత్రమైన రోజు ఎంతోమంది. త్యాగ మూర్తుల నుండి వచ్చిన ఈ తెలంగాణ ఎంతో మహానీయుడు తెలంగాణ కోసం బలిదానం. చేసిన ఈ తెలంగాణ బిడ్డల భారతీయ జనతా పార్టీ మర్రిగూడెం మండల శాఖ ఆధ్వర్యంలో వారికి సంతాపం. తెలిపి .ఈరోజు గౌరవంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటున్నాం ఈ కార్యక్రమానికి . గ్యార గోపాల్. కేసరి రవీందర్ రెడ్డి. పందుల రాములు గౌడ్. వేనేపల్లి శ్రీనివాసరావు. మండల ప్రధాన కార్యదర్శులు. చాపల వెంకటేష్. రాకొండ ప్రదీప్ రెడ్డి. గ్యార యాదగిరి .ఉపాధ్యక్షులు. గ్యార రామలింగం. కుమారస్వామి. అంజాల రమేష్ గౌడ్. పంగా యాదయ్య. పిట్టల చంద్రమౌళి శ్రీరామ్ గౌడ్ .వడ్డేమాన్ సైదులు. వెంకటంపేట శేఖర్. భూ అధ్యక్షులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం కోసం ఎదురు చూపులు

## చిన్న వయసులో మృత్యు తో పోరాడుతున్న వ్యక్తి



తిరుమలాయపాలెం.ప్రజా గొంతుక న్యూస్తిరుమలాయపాలెం మండలం పరిధికి చెందిన వ్యక్తి వరంగల్. పట్టణంలోని ఓ ఆసుపత్రిలో గత కొద్ది రోజుల గా మృత్యువుతో పోరాడుతున్నాడు. ఇక వివరాలు చూస్తే.మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామానికి చెందినా పల్లి వెంకటేష్.(32)అనే వ్యక్తి గత కొద్ది రోజులుగా అనారోగ్య సమస్యతో వరంగల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా అతడి ఆరోగ్యం రోజు రోజుకి విషమించడంతో. అక్కడ వైద్యాధికారులు మెరుగైన చికిత్స కోసం. హైదరాబాదు నగరం. తీసుకెళ్లాలని తెలిపారు. స్పందించిన కుటుంబ సభ్యులకు (సోమవారం). మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ హాస్పిటల్ కి తీసుకు వెళ్తున్నారు. రెక్కాడితే డొక్కాడని ఓ దళిత కుటుంబం( మల).లో. పుట్టిన వెంకటేష్ . పరిస్థితి చూసి ఆయన గ్రామ వాసులు.. ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించే . ఆలోచనలో ఉన్నారు. వీలైన ప్రజాప్రతినిధులు దళిత సామాజిక మరియు వివిధ పార్టీ నాయకులు యువకులు ఆయనక ఆయన కుటుంబానికి అండగా నిలిచి. ఆయనకు ఆర్థిక సహాయం చేసి ఆయన ప్రాణాలని కాపాడాలని కుటుంబ సభ్యులు ఆవేదన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున మనసున్న ప్రతి ఒక్కరూ ఎవరికీ తోచినంత వారు ఆర్థిక సహాయం అందించి. ఓ నిండు ప్రాణాన్ని కాపాడగలరు .ఫోన్ పే %ూ% గూగుల్ పే నెంబర్ పల్లి వెంకటేష్ 7013214595



## వర్కటుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో
## జెండా ఎగరవేసిన డాక్టర్ జ్యోతి

వలిగొండ జూన్ 2. ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండల పరిధిలోని వర్కట్పల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని డాక్టర్ జ్యోతి రాష్ట్ర అవతరణ దినోత్సవం లో భాగంగా జెండా ఎగరవేసి ఘనంగా వేడుకలను నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ.రాష్ట్ర అవతరణలో భాగంగా అనేకమంది త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రమని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో అధికారులు.సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఉద్యమకారుల ప్రస్తావన లేకుండా
## రాష్ట్ర అవతరణ వేడుకలా..?

### -అమరుల త్యాగాలకు గుర్తింపు ఏది. సంగిశెట్టి క్రిస్టఫర్



వలిగొండ జూన్ 2 ప్రజా గొంతుక ప్రతినిధి.రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల ఆవిర్భావ వేడుకలు జరుపుకుంటున్న సమయంలో కనీసం త్యాగాలకు విలువ లేకుండా ఉద్యమకారులే ఊసే లేకుండా వేడుకలు చేయడం ఏమిటని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ ఆగ్రహం వ్యక్తం చేశారు ఉద్యమకారులు గత ప్రభుత్వం మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువస్తే నేటికీ ఉద్యమకారుల్ల. ఊసే లేకుండా అవతరణ వేడుకలు జరపడంలో అర్థం లేదని ఆయన అన్నారు త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రమని గుర్తించుకోవాలని ఆయన అన్నారు పోరాటాలు త్యాగాలు లేకుండా తెలంగాణ వచ్చిందా అని ఆయన ప్రశ్నించారు మీరు అధికారంలోకి రావడానికి రాష్ట్రం ఏర్పడడానికి ఉద్యమకారులే వారి త్యాగలే కదా అని ఆయన అన్నారు ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకపోతే కార్యచరణ ప్రకటిస్తామని అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వాన్ని అడుగడుగునా అడ్డుకుంటామని ఆయన అన్నారు ఉద్యమకారుల ఏకైక లక్ష్యం సంక్షేమ బోర్డే అని ఆయన అన్నారు సంక్షేమ బోర్డు సాధించేవరకు పోరాటాలు తప్పవని ఆయన అన్నారు



## ఘనంగా తెలంగాణ
## ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జూన్ 02: మెదక్ జిల్లా. శివంపేట మండలంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ కమలాద్రి, కార్యాలయ సిబ్బంది,ఎంపీడీవో కార్యాలయంలో నాగేశ్వర్, మరియు సిబ్బంది మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద ఎంఈవో బుచ్చా నాయక్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద సాయి సౌమ్య, ఆరోగ్య కేంద్ర సిబ్బంది,ఆయా పార్టీల కార్యాలయ వద్ద పార్టీల అధ్యక్షులు జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది. మండలంలోని గ్రామ పంచాయతీల వద్ద గ్రామపంచాయతీ సెక్రటరీలు జాతీయ జెండాలను ఎగరవేయడం జరిగింది. అమరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రమని వారు అన్నారు.



## ఘనంగా తెలంగాణ
## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 2 ( ప్రజా గొంతుక):జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిలుగా హాజరైన తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి న్యూ ఢిల్లీ %ఽ% ప్రభుత్వ సలహాదారు (క్రీడా వ్యవహారాలు) ఎ.పి.జితేందర్ రెడ్డి,నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసులు గౌరవ వందనంతో జిల్లా యంత్రాంగం తరపున ఘన స్వాగతం పలికారు.అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.



## జెండాని ఆవిష్కరించిన
## పంచాయతీ సెక్రటరీ ఈ. గాయత్రి...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 2 (ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లామల్దకల్ మండల పరిధిలోని మంగంపేట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాని ఆవిష్కరించిన పంచాయతీ సెక్రెటరీ ఈ.గాయత్రి ఆమె మాట్లాడుతూ నూతన తెలంగాణ రాష్ట్రం 2014 జూన్ 2న ఏర్పడిందని ఉన్నారు. ఈ కార్యక్రమంలో మంగంపేట గ్రామస్తులు పాల్గొన్నారు.



## తెలంగాణ అమరవీరులకు నివాళులు

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్.

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలోని పెద్దగెట్ ప్రధాన చౌరస్తాలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పూలమాలవేసి తెలంగాణ స్వ రాష్ట్రం ఏర్పాటుకు ప్రాణ త్యాగం చేసిన అమరులను ఒక్కసారి స్మరించుకుంటూ ఘనంగా నివాళులు ఎమ్మార్పీఎస్,దళిత సంఘం ఆధ్వర్యంలో అమరవీరులకు ఘనంగా నివాళు లర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు,పిఎన్ పిఎస్ వ్యవస్థాపకులు గణపురం రఘువేందర్ గౌడ్,ఎమ్మార్పీఎస్ మండల సలహాదారులు నాగని బిచ్చయ్య,మండల దళిత సంఘం నాయకులు మాజీ గ్రామ అధ్యక్షులు జెటిగల వెంకటయ్య,రామచందర్ నాయక్, మాజీ వార్డు సభ్యులు నాగని ఎల్లయ్య,ఇదిగల శ్రీనివాస్,దొమ్మ బాబు,మండల దళిత సంఘం నాయకులు లేగల లాలు,ఘణపురం కృష్ణయ్య,కర్రే వినోద్,గాదే వెంకటేష్,తుప్పలి వెంకట్ రాములు,పోతగల బాలకృష్ణ,కొడుదుటి భాను ప్రకాష్, నాగని మురళి,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ
## ఆవిర్భావ దినోత్సవం వేడుక..



ప్రజా గొంతుక ప్రతినిధి (మల్దకల్)జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి, జాతీయ జెండాను ఆవిష్కరించారు.అలాగే మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవం పురస్కరించుకొని మల్దకల్ ఇంచార్జ్ తాసిల్దార్ ఝాన్సీ రాణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి,వైసీ మాజీ ఎంపీపీ పెద్ద వీరన్న,మాజీ సర్పంచ్ నరేందర్,ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి,ఏపీవో సుజాత,సూపర్డెంట్ పెద్ద నరసన్న,సీనియర్ అసిస్టెంట్ కరీం,సూర్య ప్రకాష్ రెడ్డి,రహిమాన్,తిరుపతి రెడ్డి,ఎమ్మారై మధు,ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు కాంగ్రెస్ నాయకులు మధు, నర్సింహులు,గోకారి, పరశురాముడు,తిమ్మరాజు,మల్దకల్, హైదర్ తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల కలెక్టర్ కార్యాలయంలో
## తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్ (ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అధికారిక కార్యక్రమంలో పాల్గొని జాతీయ పథకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాలరావు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ ,జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ డి ఎఫ్ ఓ డిసిపి భాస్కర్ ఇతర అధికారులు పలురు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అమరవీరులకు జోహార్లు.



(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ).

మర్రిగూడ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ ఉత్సవాలలో పాల్గొని మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు జాతీయ జెండా ఆవిష్కరించిన మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్,మర్రిగూడ చౌరస్తా లో తెలంగాణ అమరవీరుల స్థూపానికి పుష్పాంజలి ఘటించి, జ్యోతిని వెలిగించి ఘన నివాళి అర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రక%శీ%టించిన విధంగా జూన్ 2, తెలంగాణ అవతరణ దినోత్సవ,ఉత్సవాలలో భాగంగా మర్రిగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించి,లి తెలంగాణ అమరవీరుల కు, నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మర్రిగూడ మండల అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెన్నమనేని రవీందర్ రావు, మాజీ సర్పంచ్లు,జంగిలి రవి,వెన్నమళ్ళ నర్సింహా, ఐతపాక జంగయ్య, మారనేని లుడాడయ్య,కొట్టం రమేష్ యాదవ్, కుంభం శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీటీసీలు వెంకటంపేట బాలయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు, కోలుకుల పల్లి శంకర్, ఎరుకొండ రాము,మండల నాయకులు, రావుల రాములు,మారనేని ప్రశాంత్, ఎలిమినేటి సత్తిరెడ్డి,కుక్కడపు ముత్యాలు, అశ్వక్, సిలువేరు యాదయ్య,చాపల రవి యాదవ్,ఎడ్ల మల్లేష్ యాదవ్, మెండే లింగయ్య యాదవ్,గోపిశెట్టి వెంకటేష్, కొట్టం శ్రీనివాస్ యాదవ్, సిలువేరు యాదయ్య,గొట్టముక్కల ప్రకాష్,మాధగోని మహేష్,%ంఎ% సెల్ కన్వీనర్ సిరిపంగి శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ ఉపధ్యక్షులు ఉడుతల లవ కుమార్,గ్యార వెంకటేష్,రామావత్ శ్రీనునాయక్,మారగోని సుధీర్,తదితరులు పాల్గొన్నారు.



## సద్దా లోనిపల్లి గ్రామంలో
## జాతీయ జెండా ఆవిష్కరణ...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 2 ( ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని సద్దలోని పల్లి గ్రామ%శీ%లో పంచాయతీ కార్యాల యం దగ్గర నేడు పంచాయతీ సెక్రటరీ రేణుక జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. మన తెలంగాణ రాష్ట్రం 2014 జూన్ 2న నూతన రాష్ట్రంగా ఏర్పడిందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రథమిక పాఠశాల టీచర్స్ అలాగే గ్రామ ప్రజలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రాష్ట్ర
## అవతారణా దినోత్సవం.



ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్.. 11వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు %-% కామారెడ్డి జిల్లా శ్రీ. పటేల్ రమేష్ రెడ్డి గారు, గౌరవ చైర్మన్ తెలంగాణా టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్తెలంగాణ రాష్ట్ర 11వ అవతరణ దినోత్సవానికి విచ్చేసిన ప్రజా ప్రతినిధులకు, ఇతర ప్రముఖులకు, జిల్లా అధికారులకు, అనధికారులకు, పత్రికా విలేఖరులకు మరియు ఎలక్ట్రానిక్ మీడియా సిబ్బందికి నా హృదయ పూర్వక నమస్కారాలు.రాష్ట్ర సాధన కోసం సాగిన మహోద్యమంలో పాలుపంచుకున్న వారందరికి శుభాభినందనలు. ఈ సందర్భంగా ప్రాణాలు సైతం త్యాగం చేసిన అమర వీరులందరికి ఘన నివాళులు అర్పిస్తున్నాను. తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలు ఈ రోజు మనం ఉత్సాహ పూరిత వాతావరణంలో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించినట్టు గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఇటీవల జరిగిన నీతి అయోగ్ సమావేశంలో వెల్లడించారు.



## ముజాహిద్ పూర్ గ్రామంలో
## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి (విజయ్ కుమార్) పరిగి నియోజక వర్గ, కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామంలో, ముజాహిద్ పూర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మాసాని పెంటయ్య కుల్కచర్ల బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు సారా శ్రీనివాస్ ఆధ్వర్యంలో,ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకోవడం జరిగింది, ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ,తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలు, అనేవి తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు పూర్తయి 13 సంవత్సరంలోకి అడుగుపెట్టిన చారిత్రక సందర్భంగా నిర్వహించిన ఉత్సవాలు, 2025 జూన్ 2వ తేదీ తెలంగాణ చరిత్రమైన రోజు ఎంతోమంది,త్యాగ మూర్తుల నుండి వచ్చిన ఈ తెలంగాణ ఎంతో మహానీయుడు తెలంగాణ కోసం బలిదానం. చేసిన ఈ తెలంగాణ బిడ్డలు అని బిఆర్ఎస్ పార్టీ ముజహిద్ పూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో వారికి సంతాపం. తెలిపి .ఈరోజు గౌరవంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటున్నాం అని అన్నారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు, మాజీ ఎంపీటీసీ శ్యామ్ రావు, మాజీ వార్డ్ మెంబర్ చిట్యాల వెంకటయ్య, వికారాబాద్ జిల్లా మత్స్యకారుల సంఘం మాజీ అధ్యక్షుడు పోమాల అనంతయ్య, కిన్నెరి రాములు, ఆర్ వెంకటయ్య, బుచ్చన్న, ఆంజలాయ్య, సుమన్, గుండ రాజు, సాయికుమార్, నరసింహులు, చిట్యాల నరసింహులు, కే,కృష్ణ గోపాల్, కోర మల్లేశం, కృష్ణ,పిరోజ్ కే వెంకటేష్,స్థానిక నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా,

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 2 (ప్రజా గొంతుక ): ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ..తెలంగాణ అమరవీరులను స్మరించుకుని తెలంగాణ ఉద్యమంలో ఎంతో మంది ఉద్యమకారులుఅమరవీరులన్నాయని, వారి త్యాగాల ఫలితమే తెలంగాణ ఆవిర్భావం అని కొనియాడారు. పార్లమెంటు లో తెలంగాణ బిల్లుకు సంబంధించి బీజేపీ చేసిన కృషిని బీజేపీ నాయకులు గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ మోర్చా అధ్యక్షుడు అప్సర్ పాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఎక్బోటే, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్స్ బండల వెంకట రాములు,అక్కల రమాదేవి ,జిల్లా ఉపాధ్యక్షులు రజక నరసింహ,కె. కె.రెడ్డి,పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ ,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దేవా దాస్,జిల్లా ఐటిసెల్ కన్వీనర్ చిత్తారి కిరణ్,ఓబీసీ మోర్చా కార్య వర్గ సభ్యుడు అనిల్ ,మండల అధ్యక్షులు పట్టణ మైనార్టీ మోర్చా అధ్యక్షుడు అసిఫ్, శ్రీనివాసులు, తిరుపతి రెడ్డి,మహిళ మోర్చానాయకురాలుశోభారాణి,సత్యమ్మ ,బిజెపి నాయకులు గీత రెడ్డి,డబ్బి లేటి నరసింహ ,ఢిల్లీవాల కృష్ణ,25వార్డుశంకర్,రామకృష్ణ,నరేష్ గౌడ్, రాజుయదవ్ తదితరులు ఉన్నారు.





## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

సంస్థాన్ నారాయణపూర్ .(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య). మునుగోడు నియోజకవర్గ నారాయణపురంమండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కెసిఆర్ గారి 14 సంవత్సరాల పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి జాతీయ జెండా ఆవిష్కరించిన ,నరి నరసింహ మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ కేటీఆర్ గార్ల పిలుపుమేరకు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఆదేశాలతో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా నాయకులు కూసుకుంట్ల సత్తి రెడ్డి , చిలువేరు బిక్షపతి ,తెలంగాణ బిక్షం జక్కిడి ధన్వంత రెడ్డి బొడ్డుపల్లి గాలయ్య, ఎడ్ల సత్తయ్య జక్కిడి యాదిరెడ్డి, మాజీ సర్పంచులు ఏర్పుల అంజమ్మ, మైల యాదవ రెడ్డి ,పాండురంగ నాయక్ ,కట్టెల బిక్షపతి, జక్కర్తి పాపయ్య, దోనూరు శేఖర్ రెడ్డి ,కత్తుల సురేష్, మాజీ ఎంపిటిసిలు పద్మ ,వడ్డేపల్లి రాములు ,గడ్డంపెంటయ, గ్రామ శాఖ అధ్యక్షులు సిద్ధగోని శీను ,చెరుకుపల్లి బీరప్ప, వీరమల జంగయ్య, పొట్ట నరసింహ, రాసాల వెంకటేష్, చింతకింది ఉష ,బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు నల్పరాజు రమేష్, మండల అధ్యక్షులు పగిళ్ల శ్రీకాంత్, సిరిపంగి గాలయ, కడతాల చంద్రశేఖర్ ,గడ్డం అంజయ్య ,డప్పు అంజన్న, సంద శ్రీకాంత్, కొప్పు రామకృష్ణ ,గుండమల్ల కిరణ్, వినుకొండ శ్రీను, సికిలమెట్ల ప్రభాకర్ సూరపల్లి ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగమే తెలంగాణ రాష్ట్రం ఘనంగా
# నిర్వహించిన రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ





ప్రజా గొంతుక న్యూస్ ( ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్) మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణంలో సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలు ఘనంగా నిర్వహించినారు రాజీవ్ చౌక్ లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ, అనంతరం రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఆనాటి తెలంగాణ ఉద్యమంలో రామకృష్ణాపూర్ ప్రజలు పాల్గొన్న జ్ఞాపకాలను గుర్తు చేసారు.ఎన్నో ఏళ్లుగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు శ్రమించి దశబ్దాల కల అయిన తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న మధుర స్మృతులను గుర్తుతెచుకుంటూ అమరులైన వీరుల ప్రాణ త్యాగలను ఘనంగా స్మరించుకుంటూ రామాలయం దగ్గర అమర వీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చం ఉంచి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజల అభివృద్ధి కోసం అమరవీరుల యొక్క ఆశయాలను నెరవేరుస్తూ వారి అడుగుజాడల్లో నడుస్తూ నీళ్లు,నిధులు,నియామకాల్లో జరిగిన అన్యాయలను సరిచేసుకొంటూ ముందుకు వెళ్తుందని కొనియాడారు.కృష్ణ నది నీళ్లలో తెలంగాణకు రావాల్సిన వాటా కోసం ట్రిబ్యునల్ ముందు తమ యొక్క వాణి బలంగా వినిపిస్తుందని,గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం నిధులలో చేసిన అడ్డగోలు కేటాయింపులను ప్రజలందరికీ తెలియజేస్తూ, రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో పెట్టుబడులను పెంచుకుంటూ 2047 నాటికీ వన్ ట్రిలియన్ జీడీపీ ని పెంచుకోవాలని ఆశయంతో ముందుకు సాగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఉద్యోగ అవకాశాలు మెరుగైయ్యాయని అవినీతికి చోటు లేదని, నియామకాల్లో స్పష్టమైన నిర్దిష్ట ప్రణాళికతో నోటిఫికెషన్స్ ఇస్తుందని తెలియజేశారు. యువతకు రాజీవ్ యువ వికాసం పథకం బాగా ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ,మాజీ వైస్ చైర్మన్ విద్య సాగర్ రెడ్డి, సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్య,యాకుబ్ అలీ,శ్యామ్ గౌడ్,మాజీ కౌన్సిలర్ ఎర్రబెల్లి రాజేష్,గోపు రాజం,మెట్ట సుధాకర్, గోపతి బానేష్,ఉప్పులేటి సురేష్,వీరాస్వామి,గండి కుమార్ గౌడ్,నాగులు,పందిరి లింగయ్య,బత్తుల శ్రీను,బండారి నగేష్,భైర మల్లేశం,సంఘ రవి, బాలకృష్ణ,గోమాస శేఖర్,మస్కం సంపత్,రొడ్డ రమేష్,మల్లేష్ యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ రామకృష్ణ,మండల్ వైస్ ప్రెసిడెంట్ బోనగిరి రవీందర్, సోషల్ మీడియా భాస్కర్,రామ్ సాయి,నవీన్,రాజ్ కుమార్,ప్రసాద్ మహిళా నాయకురాల్లు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పరిగిలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి (విజయ్ కుమార్)పరిగి నియోజకవర్గ, పరిగి పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో వారి నివాసంలో జాతీయ జెండాను పార్టీ జెండాను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్రం కోసం కృషి చేసిన వారిని ఆత్మ బలిదానాల చేసిన వారిని సంతాపం తెలిపి ఉద్యమ కారులను గుర్తుకు చేసుకొని జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ,తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలు, అనేవి తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు పూర్తయి 13 సంవత్సరంలోకి అడుగుపెట్టిన చారిత్రక సందర్భంగా నిర్వహించిన ఉత్సవాలు, 2025 జూన్ 2వ తేదీ తెలంగాణ చరిత్రమైన రోజు ఎంతోమంది,త్యాగ మూర్తుల నుండి వచ్చిన ఈ తెలంగాణ ఎంతో మహానీయుడు తెలంగాణ కోసం బలిదానం. చేసిన ఈ తెలంగాణ బిడ్డలు అని,వారికి సంతాపం. తెలిపి, గౌరవంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటున్నాం అని అన్నారు,వారితో పాటు ఈ కార్యక్రమంలో, పరిగి మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యువ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## అమరవీరుల త్యాగఫలమే
## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం...



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 2 (ప్రజా గొంతుక ): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోజూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలోని తెలంగాణ ప్రొఫెసర్ జయశంకర్ సార్ మరి యు ముచ్చర్ల సత్యనారా యణ గారి చిత్రపటాలకు జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ పూల మాల వేసిన అనంతరం జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మరియు జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం 1969 కంటే మొదటి దశ నుంచే పన్నెండు వందల మంది తెలంగాణ అమరవీరుల త్యాగఫల పోరాటంతో 2014 జూన్ 2న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని, ప్రొఫెసర్ జయశంకర్ సార్ మరియు ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట మాజీ మంత్రివర్యులు ముచ్చర్ల సత్యనారాయణ గా పిలువబడే సంగంరెడ్డి సత్యనారాయణ వాగ్గేయకారుడు తెలంగాణ కోసం ఉద్యమించిన పోరాటయోధుడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు గురించి గొంతెత్తి నినదించారని తెలంగాణ ఆత్మగౌరవ ఉద్యమమే ఊపిరిగా ప్రజల తరఫున నడిగడ్డ హక్కుల పోరాట సమితి ప్రజల సమస్యలపై, నియోజక వర్గంలోని విద్య, వైద్యం,అభివృద్ధిపై నిరంతరం పోరాడుతుందని, ప్రతి గ్రామంలో ప్రజలను చైతన్యం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు,జిల్లా నాయకులు జిల్లా కార్యదర్శి లవన్న, జిల్లా నాయకులు రంగస్వామి, వెంకట్రాములు, జమ్మన్న, గద్వాల మండల నాయకులు గౌని శ్రీనివాస్యాదవ్,కార్తీక్,గట్టు,ధరూర్,మల్దకల్ మండల అధ్యక్షులు బలరాం నాయుడు, నెట్టెంపాడు గోవిందు, విష్ణు, మండల ఉపాధ్యక్షులు ప్రేమ్ రాజ్, మునెప్ప, అడివి ఆంజనేయు లు, మండల నాయకులు మీసాల కిష్టన్న,లక్ష్మన్న, భూపతి నాయుడు, ఆశన్న, కె.టి.దొడ్డి మండల నాయ కులు సుభాష్, గజేంద్ర, సామియెల్, భీమన్ గౌడ్, అంజి, నాయకులు గోపాల్, భంగి రమేష్, నాగేష్, గజేంద్ర, ఉప్పరి కృష్ణ, అంజి, కె.వీరన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో
## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



ప్రజా గొంతుక న్యూస్ ( ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్) మంచిర్యాల పట్టణంలో సోమవారం జిల్లా బి ఆర్ ఎస్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలు మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు బెల్లంపల్లి మాజీ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య చెన్నూరు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాజా రమేష్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని జెండా ఎగరవేసినారుఅనంతరం వారు మాట్లాడుతూ14 ఏళ్ల అలుపెరుగని పోరాటంతో,ఉద్యమ రథసారధి కేసీఆర్ సారథ్యంలో సాధించిన తెలంగాణ రాష్ట్రం అని అన్నారు.అమరుల త్యాగాలు, ప్రభుత్వ ఉద్యోగులు,విద్యార్థుల పోరాటాలు, సబ్బండ వర్గాల సమిష్టి కృషితోనే ఆరు దశాబ్దాల కల సహకారం అయిందని తెలిపారుకొట్లాడి సాధించుకున్న తొలి పదేళ్ల ప్రస్థానం యావత్ భారతదేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని అన్నారు తెలంగాణ ఉద్యమ ప్రస్థానంతో పాటు గత పదేళ్లలో సాగిన తెలంగాణ ఉజ్వల ప్రయాణంలో కేసీఆర్ గారితో కలిసి నడిచిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.అలాగే కాంగ్రెస్ మేనిఫెస్టో లో ఉన్న 6 గ్యారంటీలను అమలు చేయాలి అన్నారు.హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి,వారు ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేసినారు ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు, టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## సరితమ్మ స్వగృహానికి చేరుకున్న
# ఎంపి మల్లు రవి...



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి 2 (ప్రజా గొంతుక ):జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సరితమ్మ క్యాంప్ కార్యాలయాన్నికి నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన మల్లు రవి మరియు అలంపూర్ ఎమ్మెల్యే విజయుడుమొట్టమొదటి సారిగా విచ్చేసిన జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ శాలువా కప్పి పుష్పగుచ్చాం ఇచ్చి స్వాగతం పలికారు...అనంతరం తేనెటీ విందు స్వీకరించారు...ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా, తాలుకా, పట్టణ, ఆయా మండల,గ్రామాల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు...

## ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి (విజయ్ కుమార్) పరిగి నియోజకవర్గ, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతి కిరణ్ భూనేటి గారి నివాసంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించి జాతీయ జెండాను ఆవిష్కరించిన బిజెపి నాయకులు, ఈ కార్యక్రమంలో బీజేపీ పరిగి పట్టణ అధ్యక్షులు బాలకృష్ణ రెడ్డి, పరిగి మండల అధ్యక్షురాలు శ్రీమతి అనసూయ శ్యాంసుందర్, బిజెపి సీనియర్ నాయకులు డి,ఆంజనేయులు, వార్ల ఆంజనేయులు, నస్కల్ వెంకటయ్య, రమేష్,ఎస్పీ శ్రీనివాస్,బిజెపి యువ నాయకులు జై శ్రీరామ్,అనిల్ కుమార్ రజక, శ్రీశైలం, స్థానిక నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# నియోజకవర్గ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు....



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 2 (ప్రజా గొంతుక):తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు గద్వాల నియోజకవర్గం ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ ఓ ప్రకటనను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రజలకు అన్ని రంగాలలో కొనసాగుతున్న అన్యాయాలను చూసి సహించలేక తమ నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు డిప్యూటీ స్పీకర్ పదవిని త్యజించి 2001లోటీఆర్ఎస్స్థాపించారన్నారు.మహాత్మాగాంధీ చూపిన అహింసా మార్గాన్ని కేసీఆర్ అనుసరించి మహోద్యమాన్ని నిర్మించారని ,తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి ప్రజల చిరకాల ఆకాంక్షను సాకారంచేశారనిపేర్కొన్నారు.అభివృద్ధి,సంక్షేమం రెండు కండ్లుగా మహానేత కేసీఆర్ పదేళ్ల సుపరిపాలనలో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించారన్నారు.ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు,సుదీర్ఘరాజకీయ,పాలనానుభవం కలిగిన కేసీఆర్ తోనే సాధ్యమయిం దని స్పష్టం చేశారు.రాష్ట్ర వ్యవస్థాపన దినోత్సవం సందర్భంగా కేసీఆర్ సుపరిపాలనను మరోసారి గుర్తు చేస్తూ తెలంగాణ వాసులు,దేశవిదేశాలలో నివసిస్తున్న,స్థిరపడిన తెలంగాణ బిడ్డలందరికి బాసు హనుమంతు నాయుడు గారు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు

## ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ ప్రారంభించిన మండల విద్యాధికారి జి.సురేష్...



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 2 (ప్రజా గొంతుక):స్థానిక మండల వనరుల కేంద్రం మల్దకల్ నందు నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ పతాకావిష్కరణ అనంతరం మండల విద్యాధికారి జి. సురేష్ నూతన విద్యా సంవత్సరానికి సంబంధించి ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ ప్రారంభించారు. అలాగే మండలంలోని ఇతర పాఠశాలలో ఉపాధ్యాయులు పాఠ్యపుస్తకాలను వారి వారి పాఠశాలల విద్యార్థుల సంఖ్య ఆధారంగా తీసుకొని వెళ్లవలసిందిగా ప్రకటనలో కోరారు. స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మల్దకల్ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ లకు పాఠ్య పుస్తకాలు అందజేయడమైనది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి, కె భాస్కర్, బలరాం, రిజ్వాన ,లక్ష్మి, జరీనా మునెప్ప, బజారన్న , విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## కెసిఆర్ నాయకత్వంలోనే గ్రామాల అభివృద్ధి

ఎలిగేడు మండలం ముప్పిరీతోట గ్రామంలో సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ జెండా ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు గోలే లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో బిఆర్ఎస్ పార్టీ చేసిన పోరాటాల వల్లనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని అన్నారు. సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ పాలనలో ప్రతి గ్రామాలు అభివృద్ధి చెందాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు సభ్యులు, దామసది, చెవుల అజయ్, రాములు, కచ్చు రాయుడు, చెడ రాజేశం, రాజయ్య, జల్లి రమేష్,కచ్చు లింగయ్య, బిఆర్ఎస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు



## తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తల్లి సోనియమ్మ....

### చిన్న రామ చర్ల గ్రామ శాఖ అధ్యక్షుడు నిమ్మ కరుణాకర్ రెడ్డి

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తల్లి సోనియమ్మ అని చిన్న రామచర్ల గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మ కరుణాకర్ రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోవోత్సవ కార్యక్రమం సందర్బంగా, చిన్నరామాన్ చర్ల గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ.కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యకమంలో కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు, మంత్రి. ఐలుమల్లయ్య, ఉపాధ్యక్షులు. నూనెముంతల. బాపు, మాజీ సర్పంచ్, పినింటి. బాపు రెడ్డి,ప్రధాన కార్యదర్శి యండి. అన్వర్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ, యండి. రఫీ, కుండి.సిద్దులు, అడ్వొకేట్. నక్క. సిద్దులు, పూర్మ. రాంరెడ్డి, కసాల. కరుణాకర్, గుండ. నర్సిములు, కళ్లెం. రమేష్, మల్గ. బాలరాజు, గాదెపాక. దిలీప్, మల్గ. కిష్టయ్య,రామగళ్ల.రమేష్, మహిళ. అధ్యక్షురాలు. గొల్లపెల్లి. ఊర్మిళ, బూడిద.యాదమ్మ, కొత్త. కావ్య...తదితరులు పాల్గొన్నారు.

## అంజనేయ స్వామికి ప్రత్యేక మొక్కులు చెల్లించిన మాజీ వైస్ ఎంపీపీ దంపతులు

### విగ్రహాల దాత మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం సదాశివపేట గ్రామంలో ప్రతిష్టాత్మకంగా యజ్ఞ హోమాలతో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట జరుగుతుండగా ఆ కార్యక్రమానికి మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి దంపతులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక మొక్కలు చెల్లించారు. మండలంలో ఉన్న ప్రజలను ఎల్లప్పుడు అంజనేయ స్వామి కాపాడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమానికి విగ్రహాలను దాతగా అందించారు.

## చింతల నాగరాజు ను సన్మానించిన సాయినార్ కార్మికులు



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్ జీడిమెట్ల పారిశ్రామిక వాడలో సాయినార్ లేబరేటరీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో ఆరవ అగ్రిమెంటు జరిగింది. మూడు సంవత్సరాల గాను 16 వేల రూపాయలు అగ్రిమెంటు చేసినందుకు సాయినార్ లేబరేటరీ కంపెనీ కార్మికులు యూనియన్ అధ్యక్షులు చింతల నాగరాజు ను తన నివాసంలో గజమాల తో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ.... సాయినార్ కంపెనీలో ఆరు అగ్రిమెంట్లు చేసే వరకు నన్ను అధ్యక్షులుగా కొనసాగించినందుకు కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే జీడిమెట్ల పరిశ్రమ కవాడలో ఏ కంపెనీలో చేయనంత బ్రహ్మాండమైన అగ్రిమెంటు చేసినందుకు సాయినార్ కంపెనీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు.కార్మికులందరూ కలిసికట్టుగా ముందుకెళ్లడం వలన ఇంకా మరెన్నో మంచి అగ్రిమెంట్లు చేస్తానని కార్మికుల కు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సాయినర్ కంపెనీ కార్మికులందరూ పాల్గొన్నారు.

## బంగారు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం లోనే సాధ్యం...

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంబంగారు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం లోనే సాధ్యం అని బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి అన్నారు.జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం ,గోపాల్ నగర్ గ్రామంలోకాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గణపురం నగేష్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలో ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి హాజరై కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రత్యేక రాష్ట్ర సాధన ఏర్పాటుతో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన శ్రీమతి సోనియా గాంధీకి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా యావత్ తెలంగాణ ప్రజలు తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.తెలంగాణ ఉద్యమ పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల త్యాగలను స్మరించుకుంటూ వారికి ఘననివాళు లుఅర్పించారు.తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తల్లి సోనియమ్మకు తెలంగాణ ప్రజలు ఎల్లప్పుడు రుణపడి ఉంటారన్నారు.స్వరాష్ట్ర సాధనలో సబ్బండా వర్గాలు కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజల ఆకాంక్షలు కలలుగానే మిగిలిపోయాయని అన్నారు. ఈ సందర్భంగా పస్తం పోశయ్య, పర్వతం యాదగిరి, వద్ది ఎల్లయ్య, పిట్టల రాములు, చింతల కర్ణాకర్, జంపయ్య, గంగరబోయిన ఐలయ్య, జనార్దన్, నాగభూషణం, అఖిల్ మాల తదితరులు పాల్గొన్నారు.

## కొండారెడ్డిపల్లి లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### జెండాని ఆవిష్కరించిన పంచాయతీ కార్యదర్శి బి.స్వరూప్ కుమార్

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) 11వ తెలంగాణ ఆవిర్భవన దినోత్సవం సందర్భంగా కొండారెడ్డిపల్లి గ్రామపంచాయతీలో జెండా కార్యక్రమం చేయడం జరిగింది. అందులో పాల్గొన్న కొండారెడ్డిపల్లి పంచాయతీ కార్యదర్శి బి. స్వరూప్ కుమార్,కారోబార్ రాజు, మాజీ సర్పంచ్ పోలేపోగు రాజు, మాజీ డిప్యూటీ సర్పంచ్ పెబ్బే శివకుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ కుమ్మరి శేఖర్ అంగన్వాడి టీచర్ జగదీశ్వరి బాయ్ ఆశ వర్కర్ సుజాత సూరం పార్వతమ్మ త్రిప్పిశెట్టి సుదర్శన్ కుమ్మరి సత్యనారాయణ బుర్రి మల్లేష్ గౌడ్, కానం ప్రేమ్ కుమార్ గౌడ్, కుమ్మరి దశరథ్, వట్టెల లింగం, ఏర్పుల లింగం, బండ మల్లేష్, గౌతపురం శ్రీకాంత్, ఆకుల నాగయ్య, హంసమ్మ, కావాలి పార్వతమ్మ, తదితరులు పాల్గొన్నారు




## ఘనంగా హెచ్.ఎ.డబ్యూ యూనియన్ అధ్యక్షులు వేంకటాద్రి జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక కూకట్పల్లి



హెచ్.ఏ.ల్ హెచ్.ఏ.డబ్యూ గుర్తింపు యూనియన్ అధ్యక్షులు,అల్ ఇండియా హెచ్.ఏ.ల్ కోఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ కొంకా వేంకటాద్రి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కూకట్పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు సి అధ్యక్షులు, హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు యూనియన్ ఆఫీస్ లో ఘనంగా నిర్వహించారు. శాలువాతో సత్కరించి పూలమాలతో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.అనంతరం గౌతమ బుద్ధుడి చిత్రపటాన్ని బహుకరించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ హానరబుల్ ప్రెసిడెంట్ విజయ్ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ బాబు,ఉపాధ్యక్షుడు కుతాడి కృష్ణా,శ్రీనివాస్ బాబు, ఆఫీస్ సెక్రటరి సురేష్ బాబు, జాయింట్ సెక్రటరీలు డి.వెంకటపతి, నాగార్జున, వెంకటేష్, అజయ్,అబ్దుస్ షకూర్, శ్రీనివాస్,రాములు, వాహబ్, పరమేష్,జానీ మస్తానీ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నత్తి మైసయ్య జన్మదిన వేడుకలు

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి



2. జూన్ 2025. మేడిపల్లి మండలంలోని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మాజీ ఎంపీటీసీ సభ్యులు, షెడ్యూల్ కులాల సంఘాల పరిరక్షణ సంఘం సీనియర్ నాయకులు నత్తి మైసయ్య జన్మదిన వేడుకలు కాంగ్రెస్ సీనియర్ నాయకులు దాన గళ్ళ యాదగిరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ అంబేద్కర్ మన అందరికీ మార్గదర్శి ఆయన అడుగుజాడల్లో మనందరం ముందు ముందు మంచి స్థానాల్లో ఉండాలని కోరుకుంటున్నాను నా జన్మదిన వేడుకలకు విచ్చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో 13వ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మారపాక శంకర్ ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కులగండ్ల మహేందర్ రెడ్డి, బొబ్బుల లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,ప్రజా గుంతక ప్రతినిధి మంచినీళ్ళ శ్రీనివాస్, మైసగిల్ల శివ ,కళ్యాణ్ ,భాస్కర్ ,రాజు తదితరులు పాల్గొన్నారు

ప్రజా గొంతుక

మంగళవారం 03 జూన్ 2025

# రాష్ట్ర అవతరణ దినోత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్




కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం స్వరాష్ట్ర సాధనలో ప్రాణత్యాగులైన అమరవీరులను స్మరించుకుంటూ వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... ప్రత్యేక రాష్ట్ర సాధన ఏర్పాటుతో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన శ్రీమతి సోనియా గాంధీకి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా యావత్ తెలంగాణ ప్రజలు తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.తెలంగాణ ఉద్యమ పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల త్యాగలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు.తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తల్లి సోనియమ్మకు తెలంగాణ ప్రజలు ఎల్లప్పుడు రుణపడి ఉంటారన్నారు.స్వరాష్ట్ర సాధనలో సబ్బండా వర్గాలు కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజల ఆకాంక్షలు కలలుగానే మిగిలిపోయాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రం పుష్కరకాలంలో అడుగులువెస్తున్న క్రమంలో అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలు ఏడాదిన్నర కాంగ్రెస్ ప్రజాపాలనలో కార్యరూపం దాలుస్తున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళా సంఘాలు, కాంగ్రెస్ మహిళా నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, బీసి సెల్, ఎస్సి సెల్,మైనారిటీ సెల్,లేబర్ సెల్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, సేవదళ్ నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ తదితరులు పాల్గొన్నారు.




# ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్లో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ చితారమ్మ దేవి నగర్ లో ఉన్న ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ నందు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్, ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ ఫౌండర్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నా రెడ్డి ఈ కార్యక్రమాన్ని జండా వందనం తో ప్రారంభించగా ఉపాధ్యాయ బృందం తెలంగాణ తల్లి చిత్ర పటానికి పూల మాలలతో గౌరవ వందనం సమర్పించి తెలంగాణ రాష్ట గీతాలాపనతో ముగించారు.

# రాష్ట్రాన్ని ఉన్నత స్థానంలో నిలిపిన గొప్ప నాయకులు కేసీఆర్

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జంట సర్కిల్ కార్యాలయిన కుత్బుల్లాపూర్, గాజుల రామారం సర్కిల్ కార్యాలయాల్లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై మువ్వన్నెల జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ....అడుగడుగునా వివక్షకు గురైన తెలంగాణ ప్రాంతాన్ని, తెలంగాణ సమాజాన్ని ఏకం చేస్తూ ఉద్యమమే ఊపిరిగా కేంద్రంతో కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, సాధించిన తెలంగాణ రాష్ట్రాన్ని తనదైన దార్శనిక పాలనతో ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమంతో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని నెంబర్ వన్ గా అభివృద్ధి చేసిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ కే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉప కమిషనర్లు నర్సింహా, మల్లారెడ్డి, కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ,మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, ఈఈ లక్ష్మీ గణేష్, కిష్టప్ప, డీఈ లు పాపమ్మ, శిరీష, రూపాదేవి, వివిధ విభాగాల అధికారులు, స్థానిక నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బహుదూర్ పల్లి చౌరస్తాలోరాష్ట్రఆవిర్భావ వేడుకలు

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్




తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ లోని బహుదూర్ పల్లి చౌరస్తాలో మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ... ఎన్నో త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములై పని చేయాలన్నారు. ఈ యువ రాష్ట్రం గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని, ఆర్థిక మరియు సాంకేతిక అభివృద్ధి తాలూకు శక్తివంతమైన ఆధునిక పర్యావరణ వ్యవస్థను కలిగి ఉంది. తెలంగాణ ప్రజలు పురోగతి, శ్రేయస్సు మార్గంలో ముందుకు సాగాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, మాజీ వైస్ చైర్మన్ జయరామ్, మాజీ కార్పొరేటర్ పాలకృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ అవిజే జేమ్స్, బొంగునూరు కిషోర్ రెడ్డి, సక్కడి రంగయ్య, కృష్ణమూర్తి, పరశురామ్ గౌడ్, వేణు కుమార్, కరోల్ల సదానందం, జక్కుల మల్లేష్ యాదవ్, పోలీస్ జివెందర్ రెడ్డి, బెంబిడి మల్ల రెడ్డి, సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, నాగభూషణం, ధర్మారెడ్డి, డివిజన్ అధ్యక్షులు నవీన్ రెడ్డి, ఎండి లయక్, గణేష్, పెరిక శివ, పండరి, సంతోష్ ముదిరాజ్, సోమన్న గారి శ్రీధర్ రెడ్డి, ఎండి జాకీర్, బేకు శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షురాలు స్వాతి, సుజాత యాదవ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాధించుకున్న అమరవీరుల ఆకాంక్ష నెరవేరలేదు

సిపిఐ నాయకులు మిట్టపల్లి శ్రీనివాస్ రామడుగు లక్ష్మణ్ ప్రజా గొంతుక న్యూస్ ( ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)



రామకృష్ణాపూర్ పట్టణములో సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని సీపీఐ పార్టీ కార్యాలయము లొ సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి మిట్ట పెల్లి శ్రీనివాస్ జాతీయ జెండా ఆవిష్కరణ చేసికినారు అనంతరం జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇప్పకయాల లింగయ్య గార్లు అమరవీరుల స్థూపానికి నివళ్ళు అర్పించినారు ఈ సంధర్బంగా జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ నీళ్ళు నిదులు నియామకాల మీద జరిగిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని పలకులు ఆదిశగా అభివృద్ధి చేయలేకపోయారని అన్నారు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న అమర వీరుల ఆకాంక్షలు నెరవేరడం లేదు అన్నారు ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు మిట్ట పెల్లి ఫౌల్ నక్క వెంకటాస్వామి నాయకులు గొపు సారయ్య మారాపెల్లి రవి మామిడి గోపీ గుమాస మల్లేష్ మాదసు శంకర్ చిరంజీవి ఈగూడ మొండి పోతార్ల రాములు దుర్గం దేవదాసు గుడిసెల గురవయ్య కౌడగానీ సాంబయ్య తదితరాలు పాల్గోన్నారు

# జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన డిప్యూటీ తాసిల్దార్ నవత

పెద్దపులి నాగారం గ్రామంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అమరవీరుల త్యాగఫలమే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నవత ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా.. మహేశ్వరం డిప్యూటీ తాసిల్దార్ నవత జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం మాట్లాడుతూ.... అమరవీరుల త్యాగఫలమే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం 1969 కంటే మొదటి దశ నుంచి 1200 మంది తెలంగాణ అమరవీరుల త్యాగపల పోరాటంతో 2014 జూన్ రెండున తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది, అని డిప్యూటీ తాసిల్దార్ నవత తెలియజేశారు... ఈ యొక్క కార్యక్రమంలో... పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్, బండారి లింగం ముదిరాజ్,పంచాయతీ కార్యదర్శి రామకృష్ణారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పల్నాటి యాదయ్య, మాజీ వార్డు సభ్యులు గాజులపల్లి నరసింహ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జిల్లా పరిషత్ హై స్కూల్ చైర్మన్, పల్నాటి అశోక్ మాజీ వార్డ్ సభ్యులు, ఆయిలా శివకుమార్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అమీర్పేట రాములు, ఆయిల యాదయ్య గౌడ్, గ్రామపంచాయతీ కారోబార్ సురేష్,అంగన్వాడి టీచర్స్ మరియు గ్రామస్తులు గ్రామపంచాయతీ సిబ్బంది ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

# పోలీసు సేవా పతకంకు ఎంపికైన పెద్దపల్లి డిసిపి పుల్ల కరుణాకర్ ని అభినందించిన సీపీ

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి తెలంగాణ ప్రభుత్వం మహోన్నత, సేవా పతకాలను ప్రకటించింది. ఇందులో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్ డిసిపి పుల్ల కరుణాకర్ తెలంగాణ పోలీసు సేవ పతకం కు ఎంపిక కావడం జరిగింది. పెద్దపల్లి డీసీపీ సోమవారం రామగుండం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈసందర్భంగా తెలంగాణ పోలీసు సేవా పతకంకు ఎంపికైన పెద్దపల్లి డిసిపి పుల్ల కరుణాకర్ ని సీపీ అభినందించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... పోలీస్ శాఖ లో అంకితభావంతో, నీతి నిజాయితీగా విధులు నిర్వహించే అధికారులకు, సిబ్బందికి తప్పకుండా గుర్తింపు దక్కుతుందని తెలిపారు. ఉత్తమ సేవా పతకాలు అందుకున్న అధికారులు మరింత ఉత్సాహంతో విధులు నిర్వహించి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# కామారెడ్డి రక్తదాతల సమూహం ఆధ్వర్యంలో ఐఐటి ర్యాంకర్ మునీబ్ కు సన్మానం..

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్.



కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన సయ్యద్ ఇస్మాయిల్ సంజీద తబస్సుమ్ ప్రభుత్వ ఉపాధ్యాయుల కుమారుడు సయ్యద్ మునీబ్ జాతీయ స్థాయిలో ఐఐటి లో 2664 ర్యాంక్ సాధించిన సందర్భంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కర్షక్ బి.ఎడ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ కె రషీద్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన మునీబ్ జాతీయ స్థాయిలో 2664 ర్యాంక్ సాధించడం జిల్లాకే గర్వకారణం అని అన్నారు.కష్టపడి చదివితే ఎంతటి ఉన్నత లక్ష్యాన్ని అయినా సాధించవచ్చునని అన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్, ఉపాధ్యక్షులు పర్శ వెంకటరమణ,విజయరామరాజు,కిషన్ లు పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ రాకుంటే కవిత బ్యూటీపార్లర్ పెట్టుకునేది

కేతిరెడ్డి శకుంతలా రెడ్డి సంచలన వ్యాఖ్యలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :-



కవిత బీజేపీ వదిలిన బాణం అని ఆమె కేసీఆర్ కు లేఖ రాయడం వెనుక బీజేపీ ఉందని తెలంగాణ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు కేతిరెడ్డి శకుంతలా రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. బీజేపీ వ్యూహ రచనలో భాగంగానే కేసీఆర్ కు కవిత లేఖ రాసిందన్నారు. సోమవారం ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నరేంద్ర మోడీ, అమిత్ షా ఆదేశాల మేరకే కవిత పనిచేస్తోందన్నారు. కవిత లేడీ మాఫియా డాన్ అని అమె చేయని దందా, స్కాం లేదని ఘాటు ఆరోపణలు చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ బలహీనపడితే బీజేపీ మరింత బలోపేతం అవుతుందనేది మోడీ అంచనా అని మరో వైపు లిక్కర్ స్కామ్ కేసు నుంచి బయటపడేందుకు కవితకు బీజేపీ మద్దతు అవసరం అని చెప్పారు. కవిత జీఎస్టీ, దొంగ నోట్ల స్కాముల్లో కవిత భాగస్వామి ఉందన్నారు. ఆమె రూ. 800 కోట్ల అవినీతి ఆరోపణలు ఉన్నాయన్నారు. లిక్కర్ స్కాంలో కేసీఆర్ కూడా భాగస్వామి అని ఈ స్కాంకు సంబంధించిన చర్చలు ప్రగతి భవన్ లోనే జరిగాయని తెలంగాణ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు కేతిరెడ్డి శకుంతలా రెడ్డి ఆరోపించారు.అవినీతి సొమ్ము కోసమే జాగృతిబతుకమ్మ పేరుతో కవిత బతుకనేర్చిందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. తాగుడు వల్ల ఆడబిడ్డల పుస్తేలతాడులు తెగుతున్నాయని %ఖఎవ% అన్నారు. జాగృతి కోసం ఫీనిక్స్ లాంటి సంస్థల నుండి డబ్బులు వసూలు చేశారని తెలిపారు. కేసీఆర్ కవితకి పిత, తెలంగాణకి పిశాచి అని ఎద్దేవా చేశారు. జై తెలంగాణ అని పిడికిలి బిగించి దోచుకున్నది కేసీఆర్ ఫ్యామిలీ కాదా అని ప్రశ్నించారు. కవిత ఏ వ్యాపారం చేసిందని కోట్ల రూపాయలు సంపాదించిందన్నారు. అవినీతి సొమ్మును జాగ్రత్తగా కాపాడుకోవడానికే కవిత జాగృతిని బలోపేతం చేస్తోందని తెలంగాణ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు కేతిరెడ్డి శకుంతలా రెడ్డి విమర్శించారు. తెలంగాణ రాక ముందు వసూళ్ల కోసం వాడుకున్న సంస్థ జాగృతి అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. జాగృతి సంస్థ అవినీతిపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వచ్చాక రైతులకు సహాయం చేస్తామన్న కవిత ఇప్పటి వరకు బీసీ, ఎస్సీలకు నయాపైసా సహాయం చేయలేదని.. స్వార్థ రాజకీయాల కోసమే బీసి నినాదం ఎత్తుకుందన్నారు. బీసీల కోసం మాట్లాడుతున్న కవిత ఎందుకు జాగృతిని బీసీల చేతిలో పెట్టలేదని ప్రశ్నించారు. కేసీఆర్ జీవిత లక్ష్యం తెలంగాణ సాధన కాదని కేవలం తెలంగాణకి ముఖ్యమంత్రి కావడమే అని అన్నారు. చెట్ల సంతోష్ ఇప్పుడు చెట్లను ఎందుకు నాటడం లేదని నిలదీశారు. అమెరికా, దుబాయ్ లలో కేటీఆర్, కవితలకి పెట్టుబడులు ఉన్నాయన్నారు. ఇన్వెస్ట్మెంట్ చూసుకోవడానికే కేటీఆర్ విదేశాలకు వెళ్తున్నారని తెలిపారు. సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకపోతే కేసీఆర్, కేటీఆర్ మొజంజాహీ మార్కెట్లో గులాబీ పూలు అమ్ముకునే వాళ్ళని కవిత ఏపీలో బ్యూటీ పార్లర్ పెట్టుకునేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు కేసీఆర్ జెండా కూడా ఎగరేయలేదని విమర్శించారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి కామరాతిదేవికళ్యాణమహోత్సవం. పాల్గొన్న శ్రీరాములు అందెల

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ గ్రామంలో ఈరోజు శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణ మహోత్సవం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కల్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరై బీరప్ప స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ బీరప్ప స్వామి ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు జోరాల ప్రభాకర్ మరియు రావుల మల్లేష్ కలిసి శ్రీరాములు ని ఘనంగా ఆహ్వానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ సీనియర్ నాయకులు పెరాల శేఖర్ జి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీరకర్ణ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు తోట శ్రీధర్ రెడ్డి, బంగారు అనిత ప్రభాకర్, గూడెపు ఇంద్రసేన, దడిగ శంకర్, బిజెపి మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు నవారు శ్రీనివాస్ రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గడ్డం వెంకటేష్, కొంతం ప్రకాష్ రెడ్డి, సంపత్ రెడ్డి, భార్గవ్ రెడ్డి, గుండె నాగార్జున, దొడ్డి శ్రీశైలం, క్యారగారి అరవింద్, గడ్డం గణేష్, గడ్డం మధుతేజ, మీర్పేట్ మాజీ కార్పొరేటర్లు నీలా రవి నాయక్, చెవ్వ శ్రవణ్ కుమార్, రవి నాయక్, బిజెపి సీనియర్ నాయకులు గాజుల మధు, నిమ్మల రవికాంత్ గౌడ్, అంకంగారి రవి గౌడ్, బిట్టు, మురళీధర్ రెడ్డి, బిజెపి, బీజేవైఎం నాయకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ వ్యక్తి మృతి

ప్రజాగొంతుక (పాపన్నపేట జూన్ 2 )

విద్యుత్ షాక్ తో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధి పొడ్చన్ పల్లి తండాలో ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు...తండాకు చెందిన ధరావత్ మోహన్(44) ఇటీవలే ఇంటి పరిసరాల్లో నిర్మించిన బాత్ రూం గోడలు క్యూరింగ్ కోసం నీటిని పట్టేందుకు ఆదివారం సాయంత్రం ఇంటి వద్ద ఉన్న సంపులో నీటిని మోటారు ద్వారా డ్రమ్ములో నీటిని పడుతుండగా విద్యుత్ షాక్ కు గురై మృతి చెందాడు.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.పంచనామా నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## అమరుల ఆశయాలను సాధిద్దామన్న గొల్ల జాన్.

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



ఆంధ్ర వలస పాలనను వ్యతిరేకించి తొలిదశ ఉద్యమం నుండి మలిదశ ఉద్యమం వరకు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేసి అమరులైన అమరవీరులందరికి ఎన్.ఎస్.యూ.ఐ తరుపున ఉద్యమ జోహార్లు తెలియజేస్తామని అలాగే మలి దశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడుతున్న సమయంలో 1200 మంది విద్యార్థుల ఆత్మ బలిదానాలు చూసి చలించిపోయి తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నం అయినటువంటి ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించిన సోనియమ్మ కువన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు గొల్ల జాన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నా మన్నారు.అమరుల త్యాగాల పై ఏర్పడ్డ తెలంగాణ 10 సంవత్సరాల కేసీఆర్ పాలనలో అన్యాయానికి గురి అయ్యిందని అన్నారు.సాధించుకున్న తెలంగాణలో కేవలం కేసీఆర్ కుటుంబం మాత్రమే లబ్ధి పొందిందని ఆరోపించారు, కాంగ్రెస్ పార్టీ ఈ ప్రజా ప్రభుత్వం లో అమరుల ఆశయాలను ఖచ్చితంగా నెరవేర్చి దేశానికే రోల్ మోడల్ గా తీర్చిదిద్దే బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్నారు అని అన్నారు. ఆకలితో అయినా చస్తాం గాని ఈ అవమానాలు, ఆధిపత్యాన్ని మేము భరించలేం అని సాధించుకున్న తెలంగాణ.. కానీ స్వరాష్ట్రం సాధించామనే సంతోషం కరువైంది గత పదేళ్ళు అదే నియంత రాచరిక పోకడలను భరించినం.అసలైన స్వేచ్ఛ తెలంగాణను సాధించుకున్నాం.దొరపాలన నుండి విముక్తి పొందామన్నారు.

## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ నాడు స్వంత ఇంటి కలను సాకారం చేస్తున్నా ఇందిరమ్మ ప్రభుత్వం

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

ప్రజా గొంతుక న్యూస్ (ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)







మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలో సోమవారం ఎమ్మెల్యే ప్రేమ్సాగర్ రావు మంచిర్యాల 509 నస్పూర్ చెందిన 529 మంది లబ్ధిదారులకు హాజీపూర్ కు చెందిన 162 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేసినారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ ఎన్నికల్లో మాట ఇచ్చిన ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లును ఇస్తామని చెప్పి మాటను నిలబెట్టుకొని మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలో మొత్తం1,193 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లును ఇచ్చామని తెలిపారు నియోజకవర్గానికి ఇప్పటి వరకు మొత్తం 3,098 ఇందిరమ్మ ఇల్లు ఇచ్చినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి, రాష్ట్ర రెవెన్యూ ,గృహ నిర్మాణం %ఛ% సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ధన్యవాదాలు తెలిపినారుఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన.. పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం









రామగుండం పోలీస్ కమిషనర్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా, రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి మంచిర్యాల జోన్ ల ప్రజలకు మరియు కార్యాలయ అధికారులకు, సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపినారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత భారతదేశంలో ఉన్న మిగతా రాష్ట్రాల కంటే తక్కువ సమయంలో అభివృద్ధి పథంలో నడుస్తోంది. సమాజంలో శాంతియుత వాతావరణం ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. ప్రస్తుతం అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధి చెందుతుందని తెలంగాణ అభివృద్ధిలో పోలీస్ శాఖ అన్ని స్థాయిలలో భాగస్వామ్యం అవుతూ శాంతిభద్రతల పరిరక్షణలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని, తెలంగాణ ఏర్పడిన తర్వాత ప్రతి ఒక్క విషయంలో తెలంగాణ ముందంజలో ఉంది. ఇదే విధంగా భవిష్యత్తులో కష్టపడి పని చేసి ప్రజల సంక్షేమం పై దృష్టి పెట్టి పోలీస్ శాఖ తరఫున సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ప్రజలకు మరింత అందుబాటులో ఉంటూ సేవలు అందించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మహిళ భద్రత అనేది తెలంగాణ రాష్ట్రంలో మొదటి ప్రాధాన్యతలో ఉంది దానిలో భాగంగా షీ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. పోలీసులు నిరంతరం శాంతిభద్రతలు కాపాడటంలో ఎంతో శ్రమించి ప్రజల రక్షణ కోసం శ్రమించి, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ ఎలాంటి లా అండ్ ఆర్డర్ సమస్యలు లేకుండా తెలంగాణ పోలీసులు దేశంలోనే అత్యున్నత ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్న పోలీస్ వ్యవస్థగా పేరు పొందినది అని తెలిపారు. మనం అమలు చేస్తున్న పద్ధతులను దేశంలోని ఇతర రాష్ట్రాల పోలీసులు వచ్చి పరిశీలించి వివరాలు తెలుసుకొని వెళ్లడం జరుగుతుంది. భరోసా సెంటర్ లు ఏర్పాటు చేసి బాధితులకి భరోసా, అండగా పోలీసులు ఉన్నారని నమ్మకం కల్పించడం, కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుంది. తెలంగాణ ఏర్పడిన నుండి తెలంగాణ ప్రాంతంలో అసాంఘిక మావోయిస్టు మరియు టెర్రరిస్టు కదలికలు చర్యలు లేకుండా ప్రశాంత వాతావరణంలో ప్రజల జీవన సాగించడం జరుగుతుంది. అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఇన్ఫోర్స్మెంట్ వర్క్ నిర్వహించడం జరుగుతుంది. ప్రజలలో పోలీస్ పై ఒక మంచి భావన ఏర్పడింది. గంజాయి నిర్మూలనలో భాగంగా డ్రగ్ కంట్రోల్ టీమ్ లనీ ఏర్పాటు చేసి అక్రమ రవాణా, సరఫరా, సేవించడం పై పటిష్టమైన ఇన్ఫర్మేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసుకొని పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది . గంజాయి రహిత ప్రాంతంగా మార్చాలని ఉద్దేశంతో ప్రజలకు అవగాహన కల్పిస్తూ కౌన్సెలింగ్లు నిర్వహిస్తున్నాం. భవిష్యత్తులో పోలీస్ వారికి ప్రజలందరూ సహాయ సహకారాలు అందించాలని భవిష్యత్తు రాష్ట్ర అభివృద్ధిలో పోలీస్ శాఖ ప్రత్యేకమైన స్థానం ఉండాలని సీపీ ఆకాంక్షించారు.2024 సంవత్సరంలో గ్రూప్-1 మరియు గ్రూప్-%×××% సర్వీసుల పరీక్షల నిర్వహణలో సమర్థవంతంగా నిర్వహించడానికి నిర్దేశించిన పరిపాలనా ప్రక్రియ అమలులో పోలీస్ నోడల్ అధికారిగా టీజీపీఎస్ పరీక్షలకు పోలీస్ వైపు నుండి మొత్తం ఇన్ఛార్జ్గా అధికారులకు మార్గనిర్దేశం చేసిన పనితీరు ,విధులను గుర్తించి టీజీపీఎస్ కమిషన్ ఛైర్మన్ ఇచ్చిన ప్రశంస పత్రం ను అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, ఏ ఆర్ ఏ సి పి ప్రతాప్ లకు , లకు సిపి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు స్పెషల్ బ్రాంచ్ ఎసిపి మల్లారెడ్డి, గోదావరిఖని రమేష్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్ ప్రతాప్, సురేందర్, ఏవో శ్రీనివాస్, సిఐలు ఇన్స్పెక్టర్లు ఆర్ఐ లు, సూపరింటెండెంట్ లు ఆర్ఎస్ ఎస్ఐ లు,ఎస్సైలు సిపిఓ సిబ్బంది స్పెషల్ పార్టీ సిబ్బంది ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

# సొంత రాష్ట్రంలో ప్రజలు మరింత దోపిడీకి గురవుతున్నారు

సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమామహేష్
ప్రజా గొంతుక  కుత్బుల్లాపూర్



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో షాపూర్ నగర్, జగద్గిరిగుట్టలో జాతీయ జెండాను ఎగురవేసి ఆవిర్భావ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ప్రజలు దోపిడీకి గురవుతున్నారని దోపిడి పోవాలంటే సొంత రాష్ట్రం ఏర్పడాలని ప్రజలు పోరాటం చేస్తే ఆ పోరాటాన్ని అవకాశంగా మలుచుకొని తెలంగాణ రాష్ట్ర సమితి నాయకత్వం ఉద్యమాన్ని ఉధృతం చేసి చివరికి వందలాదిమంది బలిదానాలతో తెలంగాణ ఏర్పడిందని, కానీ నేడు తెలంగాణ కొంతమంది చేతుల్లో బంధీ అయిందని సంపద మొత్తం లూటీ అయిందని ప్రాజెక్టుల పేరుతో వేలాదిమంది ప్రజలు తమ గోడు ఊరు వ్యవసాయం కోల్పోతే ఇంకా పునరావాసం అందుకోకుండా  వేలాది మంది ప్రజలు ఉన్నారని ఇలా ఏ రకంగా చూసినప్పటికీ సొంత తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు మరింతగా దోపిడీకి దగాకు గురయ్యారని, టిఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోయి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ప్రజలకు మేలు చేకూరుతుందేమో అనుకుంటే అప్పటి అధికారులే అప్పటి నాయకులు అప్పటి కబ్జాదారులే నేడు మళ్ళీ కాంగ్రెస్ కండువా కప్పుకొని తిరుగుతున్నారని దీనివల్ల లాభపడేది అవకాశవాద రాజకీయ నాయకులు తప్పించి పేద మధ్యతరగతి ప్రజలు మాత్రం కాదని ఇప్పటికైనా ప్రజలంతా వాస్తవాలను తెలుసుకొని నిజంగా ప్రజల కోసం నిత్యం మాట్లాడే కమ్యూనిస్టుల వైపు నిలిస్తే దోపిడిదారులను తరిమి ప్రజారాజ్యం ఏర్పాటు చేసుకోవచ్చని అన్నారు. సిపిఐ రాష్ట్ర నాయకులు యేసురత్నం మాట్లాడుతూ... తెలంగాణ వస్తే నీళ్లు నిధులు నియామకాలు వస్తాయని ఆశించినటువంటి ప్రజలు మోసపోయారని, గద్దె ఎక్కుతున్న కుతున్న వాళ్లంతా తెలంగాణ కోసం పోరాటం చేయని వాళ్లేనని నిజమైన తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారికి ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టు 250 గజాల స్థలాన్ని ఇవ్వాలని తూతూ మంత్రంగా కొంతమందికి కవిల పేరుతో కోటి రూపాయలు ఇస్తే సరిపోదని అందరికీ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి స్వామి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్,సహాయ కార్యదర్శులు వి హరినాథ్ రావు, డి రాములు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు హైమావతి, సత్యవతి,జయమ్మ,సిపిఐ నాయకులు నరసింహారెడ్డి, సహదేవ రెడ్డి, సదానంద్, సాయిలు, దుర్గయ్య, ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబు, యువజన సంఘం కార్యదర్శి వెంకటేష్, కీర్తి, విక్రమ్, సుంకిరెడ్డి, భీమేష్, సత్తిరెడ్డి, మహేందర్, బోనాల కనకయ్య,రాజు, దేవానందం, రవి, ప్రభాకర్, జంబు, తదితరులు పాల్గొన్నారు.



# అంగడికిస్టాపూర్ లో భద్రాచల రామయ్య తలంబ్రాల పంపిణీ

-రామకోటి రామరాజు కృషి పట్టుదలను కొనియాడిన
-దేవాలయం చైర్మన్ బల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రాములు గౌడ్



సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం అంగడి కిష్టాపూర్ గ్రామంలోని శివాలయంలో సోమవారం నాడు భద్రాచల రామయ్య ముత్యాల తలంబ్రాలు పంపిణీ చేసిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు. వాటి పవిత్రత, విశిష్టత తెలియజేసి అందించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరదేవాలయ చైర్మన్ బల్లి శ్రీనివాస్, తాజా మాజీ సర్పంచ్ దుద్దెడ రాములు గౌడ్ మాట్లాడుతూ మా గ్రామానికి భద్రాచల దేవస్థాన తలంబ్రాలు తీసుకురావడం రామకోటి రామరాజు కృషి పట్టుదల అమోఘం అన్నారు. భద్రాచల సీతారాముల కళ్యానానికి మా గ్రామస్తులు రామకోటి రామరాజు ద్వారా గోటి తలంబ్రాలు అందించడం మా అదృష్టం అన్నారు. రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు. ఈరోజు కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, చారి, మైపాల్ రెడ్డి, సురేష్ పాల్గొన్నారు.



# పటిష్ట ప్రణాళిక నడుమ భూభారతి

రెవెన్యూ సదస్సులు నిర్వహణ కలెక్టర్ మెదక్ జిల్లా వ్యాప్తంగా 21 మండలాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహణ
మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి జూన్ 2)

రేపటినుండి రెవెన్యూ సదస్సులు నిర్వహణపై ఆయన మాట్లాడుతూమెదక్ జిల్లాలో చిల్పి చేడ్ మండలాన్ని పైలెట్ మండల్ కింద ఎంపిక చేసుకుని 67 గ్రామాల్లో తాసిల్దార్ డిప్యూటీ తాసిల్దార్ స్థాయిలో రెండు బృందాలు ఏర్పాటు చేసుకుని  రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. మొత్తం  1045 దరఖాస్తులు వచ్చాయని కేటగిరి వారిగా విభజించుకోవడం జరిగిందని తెలిపారు. డెస్క్ వెరిఫికేషన్ కూడా పూర్తయిందని అన్నారు. సాదా బైనామా, పి ఓ టి, మిస్సింగ్ సర్వే నెంబర్, ఎక్స్ టెంట్ సంబంధించిన అంశాలలో 250 అప్లికేషన్స్ డిస్పోజ్ చేయడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు జిల్లా వ్యాప్తంగా రేపటినుండి 20వ తేదీ వరకు నిర్వహించే భూభారతి రెవెన్యూ సదస్సులపై ఎక్కడైతే రెవెన్యూ సదస్సు నిర్వహిస్తారు ముందుగానే ప్రజలందరికీ తెలిసే విధంగా టమకా వేయించి ప్రచార నిర్వహిస్తున్నామన్నారు. ముందుగానే దరఖాస్తులు ప్రజలకు అందజేస్తున్నామని, దరఖాస్తులకు ఎటువంటి రుసుము లేకుండా పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామన్నారు, రెవెన్యూ సదస్సులు నిర్వహించేటప్పుడు ఎమ్మార్వో ,డిటి డేటా ఎంట్రీ ఆపరేటర్ సీనియర్ జూనియర్ అసిస్టెంట్ స్థాయి అధికారులు బృందంగా ఏర్పడి రెవెన్యూ సదస్సు నిర్వహిస్తారన్నారుసమస్యల పరిష్కార నిమిత్తం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు ప్రజలందరికీ హెల్ప్ డెస్క్ ద్వారా ఉత్తమ సేవలు అందుతాయని దరఖాస్తు ఫారం నింపడం రాకపోయినా  ఫామ్ నింపి ఇచ్చేలాగా ఏర్పాటు చేశామన్నారు, 20వ తేదీ నుండి ఆగస్టు 15 వరకు భూభారతి భూ సమస్యలు పరిష్కారం అయ్యేలా చూడాలని ప్రభుత్వ ఆదేశాలు కలవని చెప్పారు భూభారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణపై ఆర్డిఓ స్థాయిలో పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చామని తెలిపారు. పెద్ద రెవిన్యూ గ్రామం అయితే  రెవిన్యూ సదస్సుల పై రెండు బృందాల ద్వారా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కొత్త భూభారతి చట్టంలో నోటీసులు ఇచ్చి  పూర్తిస్థాయిలో ఎంక్వయిరీ చేసి నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. రైతులు,భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకుని భూ సమస్యలను పరిష్కారం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

# ప్రజలకు మరింత చేరువలో

గృహ నిర్మాణ శాఖ కలెక్టర్ ఎంపీడీవో కార్యాలయం నుండి
కలెక్టరేట్ కు గృహ నిర్మాణ శాఖ కార్యాలయం తరలింపులి

కలెక్టరేట్ కార్యాలయం రెండవ అంతస్తు లో నూతన గృహ నిర్మాణ శాఖ కార్యాలయాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి జూన్ 2)ప్రజలకు మరింత చేరువలో గృహ నిర్మాణ శాఖ కార్యాలయం రూపుదిద్దుకుంటుందని  జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో ఉన్న హౌసింగ్ కార్యాలయానికలెక్టరేట్ కార్యాలయ  రెండవ అంతస్తులో నూతనంగా కేటాయించిన  కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యాలయాన్ని పరిశీలిస్తూ హౌసింగ్ డిపార్ట్మెంట్ విధులు నిర్వహించే సిబ్బంది వివరాలు, కార్యాలయంలో మౌలిక వసతులు తదితర వివరాలను హౌసింగ్ పీడీ మాణిక్యం అడిగి తెలుసుకున్నారు. కార్యాలయాన్ని సీసీ కెమెరాల ద్వారా సిబ్బంది పనితీరును నిత్యం పర్యవేక్షణ చేయడం జరుగుతుందని కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ,సమయపాలనతో క్రమశిక్షణగా విధులు నిర్వహించాలని ఇందిరమ్మ ఇండ్ల సమస్యలపై ప్రజలకు ఉత్తమ సేవలందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ పలు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు,హౌసింగ్ పీడీ మాణిక్యం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టికల్ రూపంలో హెచ్.ఆర్. మోహన్ గారి మేల్కొలుపు పిలుపు

మన ప్రగతి /నాచారం

“బీజేపీ అనేది మాదిగల శత్రువుల గూటి %-% అక్కడికి వెళ్లే నాయకుడు మన నాయకుడు కాదు!”భారతదేశ ప్రజాస్వామ్యంలో ప్రతి వర్గానికీ ఒక స్థానం ఉండాలి. కానీ, బీజేపీ వంటి మనువాద పార్టీలు దళితుల్ని, మాదిగల్ని గౌరవించే మానసికత కలిగివుండవు. ఇది విమర్శ కాదు %-% ఇది మాదిగ జాతి చరిత్రతో, నిత్యజీవితంతో ముడిపడి ఉన్న నిజం. ఈ నేపథ్యంలో హెచ్.ఆర్. మోహన్ గారు ఒక తీవ్రమైన చైతన్య పిలుపునిచ్చారు %-% మాదిగ జాతి పైన బీజేపీ వేసిన నీడను ఛేదిస్తూ, బీజేపీలో చేరే నేతలను జాతిద్రోహులుగా ఖరారు చేస్తూ. బీజేపీ పాలనలో మాదిగలపై అన్యాయం %-% చరిత్రే సాక్షి2014 తర్వాత బీజేపీ ప్రభుత్వంలో:ఉన్నావ్ (ఉత్తరప్రదేశ్) %-% దళిత బాలికపై గ్యాంగ్ రేప్ చేసి సజీవంగా కాల్చిన ఘటన.హథరాస్ (ఉ.ప్ర.) %-% దళిత యువతి పై అత్యాచారం, పోలీసులు అనుమతి లేకుండా అంత్యక్రియ.గుజరాత్ %-% దళితులు గుర్రపు పెళ్లిళ్లు చేస్తే దాడులు.రాజస్థాన్, మధ్యప్రదేశ్ %-% టాయిలెట్ వాడినందుకు దళితులపై దాడులు.ఈ ఘటనల్లో మాదిగ వంటి వర్గాలపై అత్యాచారాలు, హత్యలు జరిగినా %-% బీజేపీ ప్రభుత్వం స్పందించలేదు.ఇది స్పష్టంగా చూపుతోంది %-% బీజేపీ మాదిగల పట్ల శత్రుత్వ ధోరణి కలిగిన పార్టీ అనఅంబేద్కర్ గారి అవమానానికి కారకులుగా మారిన బీజేపీ నేతలు2024లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్న మాటలు:“అంబేద్కర్ను తలుచుకోకుండా రాముణ్ణి తలుచుకుంటే ఏడేడు జన్మలూ స్వర్గం లభిస్తుంది.”ఇది మానవత్వానికే అవమానం. ఎందుకంటే:అంబేద్కర్ గారే మొదటగా దళితులకు గుడిలో ప్రవేశం కల్పించారు (కాలినడి ప్రేరణ).అంబేద్కర్ లేకపోయుంటే మాదిగ జాతికి గుడి తలుపులే తెరచేవి కావు.అందువల్ల మాకు మొదట రాముడు పరిచయం కాదు %-% మాకు దేవుడే అంబేద్కర్. మనువాద వేషధారణలో హెచ్.ఆర్. మోహన్ గారి హెచ్చరిక “రాజ్యాంగం కనుమరుగైతే, మళ్ళీ మేము మూతికి ముంత, ముడ్డికి చాటు కట్టి, చెప్పుల్లేకుండా దిగంబరంగా తిరగాల్సి వస్తుంది.”ఈ మాటలు చెప్పడమే కాదు %-% మోహన్ గారు స్వయంగా ఆ వేషధారణలో కనిపించి యువతకు మేల్కొలుపు ఇచ్చారు. “ఇది ఎక్కడికైనా వెళ్లే డ్రామా కాదు %-% ఇది మాదిగ జాతికి చరిత్రను చెప్పే విజ్ఞప్తి.” మాదిగ పేరుతో బీజేపీకి తాకట్టు పెట్టే నాయకులపై హెచ్.ఆర్. మోహన్ గారి ప్రశ్నఈరోజు తెలంగాణలో ఒక నాయకుడు, మాదిగ పేరుతో బీజేపీ గూటికి చేరే ప్రయత్నం చేస్తున్నాడు. ఆయనకు మాదిగల చరిత్రపై కనీస గౌరవం లేదని మోహన్ గారు ఖండిస్తున్నారు: “ఒక నాయకుడు జాతిపేరుతో బీజేపీలోకి వెళ్తే అతడు నాయకుడు కాదు. అతడు చరిత్రద్రోహి. అతడి ప్రయాణం మన నెత్తిన విషం చిమ్మే ప్రయాణం. బాబాసాహెబ్ రాజ్యాంగం వల్లే మాదిగలకు గౌరవంబాబాసాహెబ్ రచించిన రాజ్యాంగం వల్లే మాదిగలు విద్య, ఉపాధి, గౌరవం పొందారు.రాజకీయ ప్రాతినిధ్యం సాధించగలిగారు.మానవ హక్కులు తెలిసాయి.ఈ రాజ్యాంగాన్ని గౌరవించని పార్టీ అంటే %-% మాదిగలను తిరిగి బానిసత్వంలోకి నెట్టే పార్టీ. మాదిగ జాతికి హెచ్చరిక %-% మోహన్ గారి చైతన్య పిలుపు“మీ ఓటును గౌరవించండి. జాతి గౌరవాన్ని తాకట్టు పెట్టే నేతల్ని నిలదీయండి. బీజేపీకి చరిత్రే లేదు %-% అది మన బతుకును చీల్చే శక్తి.”“బీజేపీ అనేది మాదిగల శత్రువుల గూటి. అక్కడికి వెళ్తే మనకు తిరిగి వెలుగు లేదు.” మాధిగుల గొప్పదనం %జం% బీజేపీ కుట్రలు %-% మోహన్ గారి విశ్లేషణమాదిగ జాతి అనేది సమాజానికి శ్రమించే శక్తి. స్వాతంత్రం వచ్చాక భారత దేశ పునర్నిర్మాణ భాగంగా భారతదేశం ఇంత గొప్పగా నిర్మించడానికి పూర్తి శ్రమ నైపుణ్యత  ఈ దేశం అభివృద్ధికి ఈ దేశ నిర్మాణంలో అన్ని రంగాల్లో ముందుండి శ్రమించిన శ్రమజీవులు మాదిగ జాతి బిడ్డలు ఆ శక్తిని బానిస చేయాలని బీజేపీ కుట్ర చేస్తోంది:ప్రైవేటీకరణ పేరుతో రిజర్వేషన్లు తొలగింపు.కార్పొరేట్ పాలన ద్వారా సమానత్వం ధ్వంసం.మతపరమైన విద్వేషాలతో దళితులను మరింత వేరుచేయడం?? చివరగా %-% జాతి కోసం జాగృతం కావాల్సిన సమయం ఇదే!హెచ్.ఆర్. మోహన్ గారు చేస్తున్న ఈ మేల్కొలుపు పిలుపు:మాదిగ యువతకు ఒక చైతన్య సంకేతం.మేధావులకు, కళాకారులకు, ఇంటలెక్చువల్స్కు ఒక బాధ్యతా పిలుపు.ఇప్పటి నుంచి మనం:  రాజ్యాంగాన్ని కాపాడాలి  బీజేపీని ప్రశ్నించాలి  చరిత్రను తాకట్టు పెట్టే నేతల్ని తిరస్కరించాలిఇప్పటికైనా మేల్కొనకపోతే %-% రేపటి తరాలకు మిగిలే దుస్థితికి మనమే కారణం అవుతాం. ఒక్కజన్మ ఉంటుందీ %-% ఆ జన్మను జాతి కోసం అంకితం చేయండి. అంబేద్కర్ ఆశయాలను తాకట్టు పెట్టే మనువాద రాజకీయాలకు బలికాకండి.



# చికిత్స పొందుతూ యువకుడు మృతి...

ప్రజాగొంతుక (పాపన్నపేట జూన్ 2 )



చికిత్స పొందుతూ ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పొమ్లాతండాలో సోమవారం చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు...తండాకు చెందిన లునావత్ సురేష్(28) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.గత నెల 28న మధ్యాహ్నం ఇంట్లో నుండి పాపన్నపేటకు బయలు దేరాడు.నార్సింగి వద్ద పాపన్నపేటకు వెళ్లడానికి నార్సింగి గ్రామానికి చెందిన నీలగిరి దుర్గయ్య ద్విచక్ర వాహనంపై ఎక్కాడు.పాపన్నపేటకు వస్తుండగా శివారులోకి రాగానే దుర్గయ్య తన ముందు వెళ్తున్న టీవీఎస్ ఎక్స్‌ఎల్ ను వేగంగా ఢీకొట్టడంతో వాహనం వెనక కూర్చున్న సురేష్ కింద పడి తీవ్ర గాయాలయ్యాయి.వాహనం నడుపుతున్న దుర్గయ్యతో పాటు మరో వాహనంపై ఉన్న మొగులయ్యకు సైతం గాయాలు కాగా స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం ఆంబులెన్సులో మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.అక్కడి నుండి సురేష్ ను మెరుగైన చికిత్స కోసం హైద్రాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి అక్కడి నుండి గాంధీకి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు.మృతుడి తల్లి మారోణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

# తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమకారులదే ప్రధాన పాత్ర

తెలంగాణ అసైన్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్
తెలంగాణ ఉద్యమంలో ఎంతో కీలక పాత్ర పోషించిన శ్రీకాంత్
ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం



తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమకారుల పాత్ర వెలకట్టలేనిదని తెలంగాణ అసైన్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్. కొనియాడారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా మలి విడత ఉద్యమకారులను ఉద్దేశించి.మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా ఏర్పడిన పార్టీలకు అతీతంగా ఉంటూ రాష్ట్రాన్ని సాధించేవరకు వేలాది మంది ఉద్యమకారులు రాష్ట్ర సాధన కోసం తమ వంతుగా కృషి చేశారని గుర్తు చేశారు. ముఖ్యంగా మన ప్రాంతంలో సామాన్య ప్రజల నుంచి మేధావుల వరకు అన్ని వర్గాల ప్రజలు ఉద్యమంలో పాల్గొని తమదైన పాత్రను పోషించారు. ఉద్యమంలో భాగంగా కొందరు జైలుకు వెళ్లారని, పోలీసులు కేసులు పెట్టారని, సీమాంధ్రలో బెదిరింపులకు దిగిన భయపడకుండా రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు చేసిన పోరాటం తీరు నేటి యువతకు ఆదర్శనీయమని గుర్తు చేశారు. సకల జనుల సహకారంతో స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామని, ఇందులో ఉద్యమకారులు మొదటి వరుసలో ఉంటారని అభిప్రాయపడ్డారు. అని చిక్కిరి శ్రీకాంత్ తెలియజేశారు



# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :-

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం వినాయక నగర్ యుపిహెచ్సి ఆరోగ్య కేంద్రంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.వినాయక నగర్ యుపిహెచ్సి మెడికల్ ఆఫీసర్ డా.వినోద్ కుమార్ జెండా ఎగురవేసి తెలంగాణ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డా.శోభ రాజ్,మెడికల్ ఆఫీసర్ డా.సావిత్రి, డా.వేణుగోపాల్,జోసెఫ్, సిహెచ్ఓ రాము, హెడ్ ??నర్స్ త్రీసా, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు వి.మంగ, జగదాంబ,కవిత,ప్రేమలత,సువర్ణ,నర్సింగ్ ఆఫీసర్స్ మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణంలో

# పాల్గొన్న మెదక్ మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి

ప్రజాగొంతుక (పాపన్నపేట జూన్ 2)

పాపన్నపేట మండల పరిధిలోని ఆరేపల్లి గ్రామంలోని నూతనంగా నిర్మించిన బీరప్ప దేవాలయం లో కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బీరప్ప కామరతి దేవి కళ్యాణ మహోత్సవంలో సోమవారం మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే. యం. పద్మాదేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి, మండల నాయకులతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కురుమ సంఘం నాయకులు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు సోములు,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి,ఏడుపాయల మాజీ చైర్మన్ లు బాల గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, పాపన్నపేట్ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ వెంకట్ రెడ్డి,ఆరేపల్లి తాజా మాజీ సర్పంచ్ దావుల శ్రీనాథరావు,ఎంపీటీసీ జ్యోతి సాయిలు, మండల మాజీ సర్పంచులు నర్సింలు, నవీన్ గౌడ్, శ్రీనివాస్, నాయకులు వెంకటేశం సెట్,కొడపాక శంకర్, ఆరేపల్లి బిఆర్ఎస్ నాయకులు ఉమామహేశ్వరరావు మాణిక్ రావు , రమేష్ ,రామచంద్ర రావు ,రాజేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మహత్యలు సమస్యలకు పరిష్కారం కావు ధైర్యంగా ఎదుర్కొనాలి

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపు
రిపోర్టర్ రాకేష్, డాక్టర్ వెంకన్న బాబు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే
నాంపల్లి కోర్టు జడ్జి గుబ్బ ప్రభాకర్ గుప్తా, ఇతర ప్రముఖుల పరామర్శ
షాద్‌నగర్, జూన్ 2 (ప్రజా గొంతుక):

ప్రతిఒక్కరూ జీవితంలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనాలని, ఆత్మహత్యలు వాటికి పరిష్కారం కాదని షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు.తాజాగా తండ్రి జయరాజ్‌ను కోల్పోయిన రాజ్ న్యూస్ రిపోర్టర్ రాకేష్ కుటుంబాన్ని ఎమ్మెల్యే నెహ్రూ కాలనీలో పరామర్శించారు. ఆయనతో పాటు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, జర్నలిస్టులు కేపీ, టిడబ్ల్యూజేఎఫ్ నేతలు రాఘవేందర్ గౌడ్, నరేష్, కాంగ్రెస్ నాయకుడు చింది తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాకేష్‌ను ఓదార్చిన ఎమ్మెల్యే, “జీవితంలో చావు, పుట్టుకలు సహజం. కుటుంబానికి అండగా నిలవాలి” అని హితవు పలికారు. జయరాజ్ చిత్రపటానికి పుష్పార్చన చేశారు.అలాగే, బాబా కాలనీలో నివాసమున్న ఆంగ్ల దినపత్రిక విలేఖరి డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు కుటుంబాన్ని ఎమ్మెల్యే శంకర్ పరామర్శించారు. ఇటీవల వెంకన్న బాబు కుమారుడు ఆత్మహత్య చేసుకున్న నేపథ్యంలో కుటుంబాన్ని కలిసి ఓదార్చారు.ఈ కార్యక్రమంలో నాంపల్లి కోర్టు జడ్జి గుబ్బ ప్రభాకర్ గుప్తా, సీనియర్ జర్నలిస్టు కేపీ, టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్, కాలనీ సభ్యులు శ్రీశైలం గౌడ్, హెల్త్ శ్రీనివాస్, అడ్వకేట్ బెన్నూరి చంద్రయ్య, ఎస్పీ శివ, నాయకుడు చింది తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ“ఇతరులతో పోల్చుకోకండి. మనకన్నా లేనివారు ఎంతోమంది ఉన్నారు. జీవితాన్ని అర్థవంతంగా సాగించాలి. పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి. మానసికంగా క్షీణించకుండా ఉండేందుకు వారితో సమయాన్ని గడపాలి,” అని పిలుపునిచ్చారు.

# జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్రావు

ప్రజా గొంతుక కేసముద్రం జూన్ 2




తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా!! జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ఆదేశాల మేరకు కేసముద్రం మండల కేంద్రంలో లికాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు పిసిసి సభ్యులు దశ్రు నాయక్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళిలి సీనియర్ నాయకులు బండారు దయాకర్‌లి సందర్భంగా లినాగేశ్వర్ రావు మండల ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ శుభాకాంక్షలు తెలియజేశారు...ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కదిరే సురేందర్,మాజీ ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఎండీ ఆయాబ్ ఖాన్,చింతకుంట్ల యాదగిరి,కాకి విజయ, భూమటి పురుషోత్తం రావు,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు రఫీ ఖాన్,బాలు,ఎండీ నవాజ్ అహ్మద్, బన్నిశెట్టి వెంకటేష్,ఎలేందేర్, నయీమ్,పిల్లి రమేష్,పరకాల కుమార్,సుందర్ వెంకన్న, ఎండీ అలీమ్,విజేందర్ రెడ్డి,బానోత్ నరేష్,హరి కృష్ణ,అఖిల్,ప్రభు,రఘు తదితరులు పాల్గొన్నారు...



# పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

స్టీల్ బాక్స్‌లో చికెన్ తీసుకువచ్చిన యువకుడు డి. నాగేష్‌ను సన్మానించిన ఎమ్మెల్యే
శంషాబాద్ /జూన్ 02(ప్రజా గొంతుక )

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల ప్రణాళిక కార్యక్రమం శంషాబాద్ మున్సిపాలిటీలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రముఖులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శంషాబాద్‌కు చెందిన యువకుడు డి. నాగేష్ ప్లాస్టిక్ కవర్లను,ఉపయోగించకుండా స్టీల్ బాక్స్‌లో చికెన్ తీసుకురావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్లాస్టిక్ వినియోగం మానేసి పర్యావరణానికి మేలు చేసే విధంగా నాగేష్ చూపిన చైతన్యం అభినందనీయమని గుర్తించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆయనను మెచ్చుకొని సన్మానించాడు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ “ప్రతి ఒక్కరూ ఈ రోజు నుండి ప్లాస్టిక్‌కి గుడ్‌బై చెప్పాలి. చిన్న విషయమైనా దీన్ని అమలు చేయడం ద్వారా సమాజంలో పెద్ద మార్పు తీసుకురాగలమని డి. నాగేష్ నిరూపించాడు. పర్యావరణ పరిరక్షణను వ్యక్తిగత బాధ్యతగా తీసుకోవాలి. ఇలాంటి యువతను ప్రోత్సహించాలి,” అని పేర్కొన్నాడు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మాజీ చైర్‌పర్సన్, మాజీ కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు ప్లాస్టిక్ వినియోగం మానేసేలా అవగాహన కరపత్రాలను పంపిణీ చేశారు.



# శ్రీహరి గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు

షాద్ నగర్ /జూన్ 02(ప్రజా గొంతుక )

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, శాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అనుచరుడు కోమ్మగంటి శ్రీహరి గౌడ్‌కు పుట్టినరోజు సందర్భంగా పలువురు నాయకులు, జర్నలిస్టులు శు భాకాంక్షలు తెలిపారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల నేపథ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీహరి గౌడ్‌ను శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అతనికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, సీనియర్ జర్నలిస్టులు మోహన్ రెడ్డి, కేపీ, రాఘవేందర్ గౌడ్, కాంగ్రెస్ నేతలు రఘునాయక్, బాలరాజు గౌడ్, మహమ్మద్ ఇబ్రహీం, మాజీ కౌన్సిలర్ సర్వర్ పాషా, సయ్యద్ ఖదీర్, ముబారక్ అలీ ఖాన్, నాగి సాయిలు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీహరి గౌడ్%ా% “మీ అందరి ఆశీస్సులు, ప్రేమాభిమానాలు నాకు ఎంతో ప్రేరణనిస్తాయి. ఇదే శక్తిగా మిగిలి మరింత సేవా కార్యాచరణలో కొనసాగుతాను” అని అన్నారు.

# మలిదశతెలంగాణఉద్యమకారుడు మహబూబ్ అలీ సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి /అచ్చంపేట :-



మలిదశ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ఐఎన్టీయూసీ అచ్చంపేట తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహబూబ్ అలీ మాట్లాడుతూ, “తెలంగాణ రాష్ట్రం కోసం మలిదశ ఉద్యమంలో పాల్గొనడం నాకు గర్వంగా ఉంది. 100 రోజుల నిరాహార దీక్షలు, విద్యార్థుల అమరత్వం %-% అన్నీ కలిసి ప్రత్యేక రాష్ట్రానికి బలమైన పునాది అయ్యాయి. విద్యార్థుల రక్తం వృథా కాకుండా చూసిన తెలంగాణ తల్లి, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు సోనియా గాంధీకి తెలంగాణ ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారు,” అని తెలిపారు. అయితే, రాష్ట్రం ఏర్పాటు కోసం కాంగ్రెస్ పార్టీ ఆంధ్రలో ఓడిపోవడాన్ని కూడా పక్కన పెట్టిందని, విద్యార్థుల చావును నివారించడానికి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన తల్లి సోనియా గాంధీ దృఢ సంకల్పాన్ని స్మరించుకున్నారు. “తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నందుకు గర్వంగా ఉంది. ఈ సందర్భంగా నన్ను సన్మానించిన ఎమ్మెల్యే, నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు,” అని మహబూబ్ అలీ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రజిత మల్లేష్, మాజీ ఎంపీపీ రామనాథం, పాల కేంద్రం చైర్మన్ నరసయ్య యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండూరు శేఖర్,సునీత, శ్రీనివాస్ రెడ్డి, గౌరీ శంకర్,కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా గొంతుక
E-Paper.prajagonthukadigital.net
మంగళవారం 03 జూన్ 2025

# పటిష్ట ప్రణాళిక నడుమ భూభారతి

రెవెన్యూ సదస్సులు నిర్వహణ కలెక్టర్ ఎటువంటి రుసుము లేకుండా ఉచితంగా దరఖాస్తులు
భూభారతి రెవెన్యూ సదస్సులకు హెల్ప్ డెస్క్ ద్వారా ఉత్తమ సేవలు మెదక్ జిల్లా వ్యాప్తంగా 21 మండలాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహణ
మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి జూన్ 2 )




నేటినుండి రెవెన్యూ సదస్సులు నిర్వహణపై ఆయన మాట్లాడుతూమెదక్ జిల్లాలో చిల్పి చేడ్ మండలాన్ని పైలెట్ మండల్ కింద ఎంపిక చేసుకుని 16 గ్రామాల్లో తాసిల్దార్ డిప్యూటీ తాసిల్దార్ స్థాయిలో రెండు బృందాలు ఏర్పాటు చేసుకుని రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. మొత్తం 1045 దరఖాస్తులు వచ్చాయని కేటగిరి వారిగా విభజించుకోవడం జరిగిందని తెలిపారు. డెస్క్ వెరిఫికేషన్ కూడా పూర్తయిందని అన్నారు. సాదా బైనామా, పి ఓ టి, మిస్సింగ్ సర్వే నెంబర్, ఎక్స్ టెంట్ సంబంధించిన అంశాలలో 250 అప్లికేషన్స్ డిస్పోజ్ చేయడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు జిల్లా వ్యాప్తంగా రేపటినుండి 20వ తేదీ వరకు నిర్వహించే భూభారతి రెవెన్యూ సదస్సులపై ఎక్కడైతే రెవెన్యూ సదస్సు నిర్వహిస్తారు ముందుగానే ప్రజలందరికీ తెలిసే విధంగా టమకా వేయించి ప్రచార నిర్వహిస్తున్నామన్నారు. ముందుగానే దరఖాస్తులు ప్రజలకు అందజేస్తున్నామని, దరఖాస్తులకు ఎటువంటి రుసుము లేకుండా పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామన్నారు, రెవెన్యూ సదస్సులు నిర్వహించేటప్పుడు ఎమ్మార్వో ,డిటి డేటా ఎంట్రీ ఆపరేటర్ సీనియర్ జూనియర్ అసిస్టెంట్ స్థాయి అధికారులు బృందంగా ఏర్పడి రెవెన్యూ సదస్సు నిర్వహిస్తారన్నారుసమస్యల పరిష్కార నిమిత్తం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు ప్రజలందరికీ హెల్ప్ డెస్క్ ద్వారా ఉత్తమ సేవలు అందుతాయని దరఖాస్తు ఫారం నింపడం రాకపోయినా ఫామ్ నింపి ఇచ్చేలాగా ఏర్పాటు చేశామన్నారు, 20వ తేదీ నుండి ఆగస్టు 15 వరకు భూభారతి భూ సమస్యలు పరిష్కారం అయ్యేలా చూడాలని ప్రభుత్వ ఆదేశాలు కలవని చెప్పారు భూభారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణపై ఆర్డిఓ స్థాయిలో పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చామని తెలిపారు. పెద్ద రెవిన్యూ గ్రామం అయితే రెవిన్యూ సదస్సుల పై రెండు బృందాల ద్వారా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కొత్త భూభారతి చట్టంలో నోటీసులు ఇచ్చి పూర్తిస్థాయిలో ఎంక్వయిరీ చేసి నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. రైతులు,భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకుని భూ సమస్యలను పరిష్కారం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

# నాణ్యమైన విత్తనం - రైతన్నకు నేస్తం

నిరుపేదలకే ఇందిరమ్మ ఇల్లు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు, రైతులకు విత్తనాలు పంపిణీలో
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలదారు కే. కేశవరావు ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి జూన్ 2)



మెదక్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ ప్రాంగణంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం లో భాగంగా . ముఖ్య అతిథి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలదారు కే. కేశవరావు మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, గ్రంథాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి,హౌసింగ్ పీడీ మాణిక్యం, జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ తో కలిసి రైతులకు,విత్తనాలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరి ప్రొసీడింగ్స్ అందజేశారుసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది .నాణ్యమైన విత్తనంతో సమృద్ధిగా పంటలు పండించి తద్వారా దేశ సమగ్ర అభివృద్ధికి తోడ్పడాలనే మహోత్తర లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఒక వినూత్న కార్యక్రమం ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో 8 మంది రైతులకు విత్తన కిట్లు అందజేయడం జరిగింది. విత్తుకొద్దీపంట అనే నానుడిని నిజం చేస్తూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వ్యవసాయ శాఖ ప్రారంబించింది.మెదక్ జిల్లాలోని 21 మండలాల్లోని ప్రతి రెవెన్యూ గ్రామానికి నాణ్యమైన వరి పెసర విత్తనాలు పంపిణీ చేశాయి. కార్యక్రమం ఉద్దేశం , అమలు ఈ విత్తనాల పంపిణీ కేవలం విత్తనాలు ఇవ్వడమే కాదు, దీని వెనుక పటిష్టమైన ప్రణాళిక ఉందని అన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామంలో నుండి ముగ్గురు రైతులను ఎంపిక చేసి వారికి విత్తనాలను అందజేయడం జరుగుతుంది. తెలిపారు. ఈ రైతులు తమ పొలాల్లో విత్తనాలను పండించి, తద్వారా పండిన విత్తనాన్ని ఇతర రైతులకు చేరవేసేలా ఒక బృహత్తర కార్యక్రమం రూపొందించబడింది. ఇది విత్తనాలభ్యతను పెంచడం కాకుండా నాణ్యమైన విత్తనంపై అవగాహన కల్పించడానికి దోహదపడుతుంది. శాస్త్రవేత్తల పర్యవేక్షణ సలహాలు ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి పండించిన పంటను పర్యవేక్షించడానికి ప్రతి మండలానికి ఒక శాస్త్రవేత్తలు నియమించారు. ఈ శాస్త్రవేత్తలు పంట పొలాలను సందర్శించి రైతులకు అవసరమైన సలహాలు సూచనలు అందిస్తారు. దీనివల్ల రైతులు ఎదుర్కొనే తక్షణ పరిష్కారం లభిస్తుందని అంతేకాకుండా ఒక క్షేత్ర దినోత్సవం కూడా నిర్వహించడం జరుగుతుంది. ఇది రైతులు అనుభవాలను పంచుకోవడానికి నిపుణుల నుండి మరింత తెలుసుకోవడానికి ఒక వేదికగా ఉపయోగపడుతుంది అని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వుల ప్రొసీడింగ్స్ పంపిణీ చేశామని చెప్పారు. ఈరోజునుండి 06వ తేదీ వరకు లబ్ధిదారులకు వారి ఇంటికి ప్రొసీడింగ్స్ అందజేయబడతాయన్నారు. ప్రొసీడింగ్స్ పొందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వెంటనే ఇండ్లు మొదలు పెట్టుకుని త్వరితగతిన పూర్తి చేసుకున్నట్లయితే డబ్బులు మంజూరు అవుతాయన్నారుఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ,వ్యవసాయ అధికారులు రైతులు పాల్గొన్నారు.

# తెలంగాణ భవన్ లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న :ఎంపీ రవిచంద్ర

ప్రజా గొంతుక / /హైదరాబాద్/ జూన్ 2




తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెట్టి ప్రజల 70 ఏండ్ల కలను సాకారం చేసిన మహానేత కేసీఆర్ పేరు ప్రతిష్టలు సూర్యచంద్రులు ఉన్నంత కాలం కలకాలం నిలిచి ఉంటాయని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.కేసీఆర్ వంటి దార్శనికులు, వైతాళికులు,మహా నాయకులు ఎప్పుడో వందల ఏళ్లకు ఒకసారి పుడుతారని, ఉద్యమాన్ని శాంతియుతంగా ముందుకు నడిపి అనితర సాధ్యం అనుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెట్టారన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం సందర్భంగా హైదరాబాద్ తెలంగాణ భవన్ లో సోమవారం జరిగిన వేడుకలలో ఎంపీ రవిచంద్ర పాల్గొని ప్రసంగించారు.కేసీఆర్ రాష్ట్రానికి పదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉండి రైతు బంధు,మిషన్ కాకతీయ,మిషన్ భగీరథ వంటి వినూత్న పథకాలు ప్రవేశపెట్టి దేశం గర్వించే విధంగా గొప్పగా అభివృద్ధి చేశారని వివరించారు.కేసీఆర్ ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేసిన మిషన్ భగీరథ పథకాన్ని "హర్ ఘర్ జల్" పేరుతో కాపీ కొట్టిందని పేర్కొన్నారు.అదేవిధంగా రైతుబంధు, బీమా పథకాలను పేర్లు మార్చి పలు రాష్ట్రాలు ప్రవేశపెట్టడం జరిగిందని ఎంపీ రవిచంద్ర వివరించారు. ఎల్కతుర్తిలో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజలు లక్షల సంఖ్యలో తరలి రావడంతో అధికార పక్షం హడలెత్తిపోయిందని,అమెరికాలోని డల్లాస్ పార్టీ వేడుకలు జరుగుతుండడం ఆనందదాయకమని ఎంపీ రవిచంద్ర చెప్పారు.కేసీఆర్ హయాంలో మన హైదరాబాద్ గొప్పగా అభివృద్ధి చెంది డల్లాస్ నగరాన్ని మరిపించేలా రూపుదాల్చిందన్నారు.బీసీ బిడ్డనైన తనను కేసీఆర్ రాజ్యసభకు రెండు సార్లు పంపడం గర్వకారణంగా ఉందని,ఇది బీఆర్ఎస్, కేసీఆర్ తో సాధ్యమయిందన్నారు.ఇందుకుగాను బీసీలందరం కేసీఆర్ కు కొండంత అండగా ఉందామని ఎంపీ వద్దిరాజు అన్నారు.మనమందరం మరింత కష్టపడి వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి తిరిగి తీసుకొద్దామని పార్టీ శ్రేణులకు ఎంపీ వద్దిరాజు పిలుపునిచ్చారు.

# "నీదెంది..? నువ్వెంత..!" షాద్‌నగర్ ఆర్డీవో కార్యాలయంలో కాంగ్రెస్ నేతల బాహుబాహీ

తెలంగాణ ఆవిర్భావ వేడుకల సందర్భంగా ఉద్యమకారుల గౌరవ వేదికే రాజకీయ విభేదాలకు అడ్డాగా మారింది
మాజీ జెడ్పిటీసి వెంకటరామిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్ మధ్య వాగ్వాదం
ఎమ్మెల్యే శంకర్ సమక్షంలో చోటుచేసుకున్న ఘటన షాద్‌నగర్, జూన్ 2 మన(ప్రజా గొంతుక ప్రతినిధి):



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో షాద్‌నగర్ ఆర్డీవో కార్యాలయం ఒక్కసారిగా రాజకీయ విభేదాలకు వేదికైంది. ఉద్యమంలో పాల్గొన్నది ఎవరు? నిస్వార్థంగా పోరాటం చేసింది ఎవరు? అనే విషయాలపై ఇద్దరు కాంగ్రెస్ నాయకులు బాహాబాహీకి దిగారు. మాజీ జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండ్రాతి బాలరాజ్ గౌడ్ మధ్య ఈ మాటల తూటాలు పేలాయి.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఉద్యమకారులను, సీనియర్ జర్నలిస్టులను సన్మానించే కార్యక్రమం ప్రారంభమైంది. అదే సమయంలో "నిజమైన ఉద్యమకారులు ఎవరు?" అనే ప్రశ్నలతో బాలరాజ్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేయడంతో వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది."నీవెంత..? నువ్వెందుకు మాటలాడుతున్నావ్?" అంటూ వెంకటరామిరెడ్డి ఘాటుగా స్పందించగా, దానికి ప్రతిగా బాలరాజ్ గౌడ్ కూడా బలంగా ఎదురుతిరిగారు. పరిస్థితి అదుపుతప్పే సూచనలు కనిపించడంతో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, రఘు, జాంగారి రవిలు మధ్యవర్తులుగా నచ్చజెప్పే ప్రయత్నం చేశారు.వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ, "ఉద్యమంలో పాల్గొని ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాం. జైలు పాలైనా రోజులున్నాయి" అని భావోద్వేగంగా వెల్లడించారు. ఎమ్మెల్యే శంకర్ ఇరువురి తీరుపై అసహనం వ్యక్తం చేస్తూ,"ఇది సభ వేదిక.. బజారుకాదు. మాటలకు నియంత్రణ ఉండాలి" అని తేల్చిచెప్పారు.వివాదం అనంతరం వెంకటరామిరెడ్డి సమావేశానికి హాజరుకాలేదు. బాలరాజ్ గౌడ్ మాత్రం కార్యాలయంలోకి వచ్చి మిగతా నాయకులతో కలిసి కూర్చొన్నట్లు తెలిసింది.

# నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపం తెలంగాణ రాష్ట్రం..

– అమరవీరుల త్యాగఫలం తెలంగాణ రాష్ట్రం..– అమరవీరుల త్యాగాలు మరువలేనివి..
పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మరియు మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేసి అనంతరం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్ స్టాండ్ సమీపంలోని అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు నివాళులర్పించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావుఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.. మొదటగా తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన శ్రీమతి సోనియమ్మ గారికి తెలంగాణ రాష్ట్ర ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ఎంతో మంది ప్రాణత్యాగం చేయడం జరిగిందని అమరవీరులకు ఈరోజు నివాళులు అర్పించడం ఎంతో అవసరమని అన్నారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల ప్రణాళిక – ఒక్క మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంతో ఏర్పాటు చేసిన పోస్టర్ ను పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఆవిష్కరించి నాయకులు, మున్సిపల్ సిబ్బంది మెప్మా సిబ్బంది తో ప్రతిజ్ఞ చేయించడం జరిగిందని అనంతరం మెప్మా ఎస్.ఎస్.హెచ్ సంఘం మహిళలకు 2 కోట్ల 69 లక్షల చెక్కును అందజేశారు..అనంతరం పెద్దపల్లి మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్,వెంకటేష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్, అన్నయ్య గౌడ్,పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్, ఈర్ల స్వరూప,మాజీ కౌన్సిలర్లు,నూగిళ్ల మల్లయ్య,, భూతాగడ్డ సంపత్, సాయద్ మాసర్త్, సందవేణి రాజేందర్, బండారు రామూర్తి, కదర్ల శ్రీనివాస్, కట్కూరి సుధాకర్ రెడ్డి, బొంకురి అవినాష్, జెగదీష్, శ్రీమ్మన్, సుభాష్, నాదేం, బొడ్డుపల్లి శ్రీనివాస్,మున్సిపల్ సిబ్బంది, మెప్మా ఆర్పీలు, ఓబీలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ మంత్రి చేతుల మీదుగా రైతన్నకు నాణ్యమైన విత్తన పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ జూన్ 2/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'నాణ్యమైన విత్తనం – రైతన్నకు నేస్తం' కార్యక్రమం కొత్తగూడెంలోని ప్రగతి మైదానంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ఎంపిక చేసిన పది మంది రైతులకు నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి కొత్తగూడెం నియోజకవర్గ శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జతీష్ వి. పాటిల్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రోహిత్ రాజ్ హాజరయ్యారు.విత్తన డైరెక్టర్ డా. నగేష్ కుమార్ మాట్లాడుతూ, ఈ విత్తనాలను రైతులు తమ పొలాల్లో సాగు చేసి, మిగిలిన రైతులకు సరఫరా చేయాలని సూచించారు. ఈ విధంగా రైతులు తమ విత్తనాలను తామే ఉత్పత్తి చేసుకుని, స్వయం సమృద్ధి సాధించే దిశగా అడుగులు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. వి. లక్ష్మి నారాయణమ్మ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బాబారావు, వరి ప్రధాన శాస్త్రవేత్త డి.ఎ. కృష్ణ, కేవీకే శాస్త్రవేత్తలు డా. నవీన్ కుమార్, డా. శ్రీనివాసరావు, కొత్తగూడెం నరసింహ రావు, మండల వ్యవసాయ అధికారులు, డా. శ్రీలత, విస్తరణ అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం రైతులకు నాణ్యమైన విత్తనాల లభ్యతను పెంచి, వ్యవసాయ రంగంలో సానుకూల మార్పులను తీసుకురావడానికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం

ప్రజా గొంతుక,చౌడాపూర్:

రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను చౌడాపూర్ మండలవ్యాప్తంగా నిర్వహించారు.గ్రామపంచాయతీ,ఎంపీడీవో ఆఫీస్,ఎమ్మార్వో ఆఫీస్,ప్రభుత్వ ఆఫీసులలో జాతీయ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు.జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మండల తాసిల్దార్ వహీదా ఖాతూన్,ఎంపీడీవో సోమలింగం,వ్యవసాయ అధికారి పరిమళ,ఎంఈఓ రాంచందర్,మండల ఇన్చార్జ్ ఎంపీఓ రాజిరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసులు,పోలీసులు,వివిధ శాఖల అధికారులు,అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు హాజరయ్యారు.



# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంకార్యాలయం వద్ద తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గండీడ్ జూన్ 2 ప్రజా గొంతుక న్యూస్

మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద జాతీయ జెండాను పి ఎ సి ఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ.ఎగరవేయడం జరిగింది. కార్యక్రమంలో. పిఎసిఎస్ సీఈవో ఆశన్న, డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి, గండీడ్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్ రావు, శ్రీనివాస్, మమ్మద్, పి ఎ సి ఎస్ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్రాబాద్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ..

గ్రామపంచాయతీ కార్యదర్శి పి.మల్లేష్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని అమ్రాబాద్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామపంచాయతీ కార్యదర్శి పి.మల్లేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి చిత్రపటాలకు పూలమాలలు వేసి, తెలంగాణ అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి అమరులను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాకముందు ఉద్యోగాలు, నిధులు, నీళ్లు, నియామకాలలో ఆంధ్ర వారి పాలనలో అణిచివేతకు గురయ్యి తొలి దశ, మలిదశ ఉద్యమం ద్వారా పోరాటం చేసి సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో సాధించినటువంటి ఫలితాలను వివరించారు. కుల, మత, వర్గ బేధం లేకుండా అందరం కలిసికట్టుగా ఉత్సవాలను జరుపుకుంటూ ఇదే స్ఫూర్తితో మండలాన్ని అన్ని రంగాలలో ముందుండేలా సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు,పంచాయతీ కార్యదర్శులు, మండల, గ్రామస్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# భావోద్వేగాల నడుమ పొత్కపల్లి పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.

- రెండున్నర దశాబ్దాల తర్వాత అపూర్వ కలయిక
ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం




ఓదెల మండలంలోని పొత్కపల్లి ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు రెండున్నర దశాబ్దాల తర్వాత ఆదివారం రోజున పాఠశాల ఆవరణలో సమావేశమై తమ ఆత్మీయతను పంచుకున్నారు. 2000 సంవత్సరం ఎస్ఎస్సి బ్యాచ్ కు చెందిన విద్యార్థులు పద్మ, రాంగోపాల్ రెడ్డి ల నాయకత్వంలో సమావేశమై తమకు నాడు పాఠాలు నేర్పిన అందుబాటులో గల గురువులను సత్కరించి తామున్న ప్రస్తుత స్థితిగతులను చర్చించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ,, భావోద్వేగాలకు గురయ్యారు. పొత్కపల్లి పాఠశాల అందించిన పునాది విద్యతో అనంతరం తాము ఉన్నత విద్యాభ్యాసం కొనసాగించి జీవితంలో స్థిరపడిపోయామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థిని రమాదేవి మాట్లాడుతూ.. రూపు నారాయణపేటకు చెందిన తాను అత్యంత నిరుపేద స్థితిలో దాతల సహాయంతో చదువు కొనసాగించి ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో స్థిరపడిపోయానని తెలిపారు. పొత్కపల్లిలో విద్యాభ్యాసాన్ని ప్రారంభించిన తాను ప్రస్తుతం అనన్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇతరులకు సహాయం చేస్తున్నామని తెలిపారు. సిల్వర్ జూబ్లీ ఎస్ఎస్సి బ్యాచ్ కు చెందిన ఇద్దరు ఒంటరి మహిళలు పుష్పలత మరియు మయూరి తాము విద్య ప్రాధాన్యతను గుర్తించి తమ పిల్లల ఉన్నత విద్యాభ్యాసం కోసం కృషి చేస్తున్నామన్నారు. ఈ బ్యాచ్ కు చెందిన అనేకమంది విద్యార్థులు టీచింగ్, ఐటీ రంగం, వ్యాపారం , ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తూ పొత్కపల్లి పాఠశాల తమకు అందించిన పునాది విద్యను గుర్తు చేసుకున్నారు. ఈ పాఠశాలలో గతంలో తమకు విలువైన సేవలు అందజేసి దివంగతులైన ఉపాధ్యాయులను స్మరించుకొని రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో తమ కు పాఠాలు నేర్పిన గురువులైన లింగయ్య, మంజుల, సత్యనారాయణ, శ్రీనివాసరెడ్డి మరియు పూర్వ వ్యాయామ ఉపాధ్యాయుడు మొగిలయ్యలను మెమొంటో శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ హెచ్ఎం లింగయ్య మాట్లాడుతూ.. గురువుల పట్ల పాఠశాల పూర్వ విద్యార్థులకు గల గౌరవభావం ప్రశంసనీయమని పేర్కొన్నారు. పూర్వ ఉపాధ్యాయుడు సత్యనారాయణ మాట్లాడుతూ.. రూపు నారాయణపేట విద్యార్థులు తన పట్ల కనపరిచిన ఆదరణ మరచిపోలేనిది అన్నారు. ఉపాధ్యాయుడు నోముల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. తాము విధి నిర్వహణలో భాగంగా విద్యార్థులకు తమ శక్తి మేరకు బోధన చేశామని, అయితే అత్యంత క్రమశిక్షణతో ఉన్నత చదువులు కొనసాగించి సిల్వర్ జూబ్లీ బ్యాచ్ విద్యార్థులందరూ జీవితంలో స్థిరపడిపోవడం గురువులుగా తమకు గర్వకారణంగా ఉందని తెలిపారు. అంతేకాకుండా ఈ ఆత్మీయ సమ్మేళనం స్ఫూర్తిని తదుపరి దశలో సమాజ అభివృద్ధికి వినియోగించాలని కోరారు. అటుకుల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. తరగతి గది సమాజాభివృద్ధిని నిర్దేశిస్తుందని, అంతేకాకుండా నాణ్యమైన విద్య వ్యక్తిని ఉన్నత స్థానంలో నిలబెడుతుందని తెలిపారు. ప్రస్తుత విద్యారంగం ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని ఆయన వివరించారు. విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు మొగిలయ్య మాట్లాడుతూ.. అణగారిన వర్గాల విద్య కోసం శ్రమించిన సావిత్రిబాయి, జ్యోతిబాపూలేల కృషిని వివరించారు.ఉపాధ్యాయురాలు మంజుల మాట్లాడుతూ.. తాను జిహెచ్ఎం గా పదోన్నతి పొంది ప్రస్తుతం ఒక ఉన్నత పాఠశాలకు హెచ్ఎం గా వ్యవహరిస్తున్నప్పటికీ మొదటి పాఠశాల పొత్కపల్లి ని ఎన్నటికీ మర్చిపోలేను అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రమౌళి వ్యాఖ్యాతగా వ్యవహరించగా శ్రీనివాస్ వందన సమర్పణ చేశారు.

# బిఆర్ఎస్యూత్ముఖ్యనాయకుల తో సమావేశమైన మాజీ ఎమ్మెల్యే దాసరి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



పెద్దపల్లి లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఓదెల బిఆర్ఎస్ పార్టీ యూత్ ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ,, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల హామీలు ఇచ్చినటువంటి అనేక హామీలన్నీ కూడా విస్మరించడం జరిగిందన్నారు. ఆరు గ్యారెంటీ ల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారని ఇకనైనా ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలన్నీ కూడా ప్రజలందరికీ వివరిస్తూ గ్రామ గ్రామాన నిలదీయాలని యువకులకు దిశా నిర్దేశం చేశారు. రానున్న కాలంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్,కోమల్ రెడ్డి,మద్దెల శ్రీనివాస్,జోంగోని వెంకటేష్,అంజిరెడ్డి,మేర్గు మణికంఠ,మద్దూరి కుమారస్వామి,గడ్డం శ్యాంకుమార్, గుండేటి అరవింద్, గుండేటి మహేందర్,అంబాల కుమార్,పూర్ణచందర్ రెడ్డి,రాసాల అశోక్, అంబాల కళ్యాణ్,కొండ్ర రవీందర్,కృష్ణ,గూడూరు కుమార్,కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల నూతన ఆర్డీవో గా బాధ్యతలు స్వీకరించిన ఎల్. అలివేలు

జోగులాంబ గద్వాల్ జిల్లా ప్రతినిధి (ప్రజా గొంతుక)



గద్వాల డివిజన్ నూతన ఆర్డీవో గా సోమవారం రోజున శ్రీమతి. ఎల్. అలివేలు బాధ్యతలు స్వీకరించారు. గత కొన్ని నెలలుగా ఖాళీగా ఉన్న గద్వాల డివిజన్ ఆర్డీవో పోస్టులో ప్రభుత్వం బదిలీపై ఆమెను నియమించడం జరిగినది. ప్రస్తుతం అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న భూసేకరణ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు నుండి ఆమె బాధ్యతలను సేకరించారు. ఇంతకు క్రితము వరంగల్ జిల్లా గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ లో డిప్యూటీ కలెక్టర్ గా విధులు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గారిని మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకెను అందజేశారు.

# జూన్ 10 వరకు జీలుగా విత్తనాలు విత్తుకోవచ్చు... వ్యవసాయ అధికారి భాస్కర్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

ఓదెల మండలం లో నీ ఆగ్రోస్ కనగర్తి, డీసీఎంస్ పోత్కపల్లి సెంటర్ లలో జీలుగా విత్తనాలు అందుబాటు లో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి భాస్కర్ ఒక ప్రకటన లో తెలిపారు. జీలుగా లాంటి పచ్చి రొట్టె ఎరువులు వేసుకోవడం వలన భూసారం పెరగడం తో పాటు, రైతుకు రసాయనిక ఎరువుల వాడకం తగ్గి పంట పెట్టుబడి తగ్గుతుంది అని అన్నారు. జూన్ 10 వ తేదీ వరకు జీలుగా విత్తనాలు విత్తుకోవచ్చు అని అన్నారు. రైతు సోదరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని తెలిపారు.



# అమరుల త్యాగ ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం

నాటి మలిదశ తెలంగాణ ఉద్యమకారులు జిల్లా బిల్డర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ఎల్గూరి పాండు గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులకు ఘనంగా సన్మానం ప్రజా గొంతుక న్యూస్, (జూన్ 2)సూర్యాపేట:



అమరుల ప్రాణ త్యాగ ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని నాటి తెలంగాణ ఉద్యమకారులు కుంట్ల ధర్మార్జున్, నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మందారి డేవిడ్ కుమార్, అన్నారు. జిల్లా కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ ఉద్యమకారుడు,సూర్యాపేట జిల్లా బిల్డర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఎల్గూరి పాండు గౌడ్ ఆధ్వర్యంలో నాటి మలిదశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 1200 మంది అమరుల త్యాగాల పునాదుల ఫలితంగా నీళ్లు, నిధులు, నియామకాల సాధనే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని చెప్పారు. తెలంగాణ ఉద్యమ సాధనలో పోలీస్ లాఠీలకు, తూటాలకు భయపడకుండా తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షే ధ్యేయంగా అనేక జేఏసీలు గా ఏర్పాటై, సబ్బండ వర్గాల ప్రజలు భాగస్వాములై ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమ సాధనను గుర్తు చేసుకుంటే రోమాలు నిక్క పొడుస్తాయని తెలంగాణ ఉద్యమ సాధనలో పాల్గొనని వారు పెత్తనం చెలాయిస్తున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమ సాధనలో పాల్గొన్న ఉద్యమకారులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు మాజీ కౌన్సిలర్ ఆకుల లవ కుశ, నాతి సవీందర్, గట్ల రమాశంకర్, గండూరి రమేష్, తండు నాగరాజు, గట్ల శశాంక్, నారబోయిన కిరణ్ కుమార్, తూడి నరసింహారావు, బెల్లంకొండ యాదగిరి, ఎస్ కె రఫీ, ఎలుగూరి రమా కిరణ్ గౌడ్, బత్తిని వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# దేవేందర్ గౌడ్ మరణంతో బిజెపిలో తీరని లోటు

పార్థివ దేహాన్ని పై బిజెపి జెండా కప్పి నివాళులర్పించిన అందెల శ్రీరాములు
మంచి నాయకుడిని కోల్పోయాం శ్రీరాములు ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల్ కటికపల్లి గ్రామ వాస్తవ్యులు బిజెపి సీనియర్ నాయకులు దేవేందర్ గౌడ్ ఈరోజు స్వర్గస్తులయ్యారు విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు నివాసానికి వెళ్లి దేవేందర్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీరాములు దేవేందర్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. దేవేందర్ గౌడ్ మరణించడం చాలా బాధాకరమని లేని లోటు పార్టీకి చాలా నష్టమని, పార్టీకి చేసిన సేవలు మరువలేనివని అన్నారు. అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, మండల బిజెపి మరియు బీజేవైఎం నాయకులు నివాళులు అర్పించారు.

# టి యు జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా అవతరణ వేడుకలు

హైదరాబాద్ గన్ పార్క్ జూన్ 2 ప్రజా గొంతుక డెస్క్



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను హైదరాబాద్ గన్ పార్క్ దగ్గర తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా అవతరణ వేడుకలు నిర్వహించారు అమరవీరుల స్థూపం దగ్గర నివాళులు అర్పిస్తూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని గుర్తించాలని టీ.యు జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సుల్తాన్ యాదగిరి సెక్రటరీ జనరల్ ప్రపోల్ రామ్ రెడ్డి. కోశాధికారి చంద్రశేఖర్ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేస్తారని ఆశతో ఎదురు చూశామని కానీ ఉద్యమకారుల ఆశలు ఆశలుగానే మిగిలిపోయాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు హక్కులను సాధించుకోవడానికి కార్యచరణ ప్రకటిస్తామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు,

వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్,
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పటాన్చెరువు జూన్ 02,



పటాన్‌చెరు పట్టణంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం, జి హెచ్ ఎం సి కార్యాలయం, మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణల్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి , కార్పొరేటర్ మెట్టు కుమార్ , బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాదిరి ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయాలు, వారి ఆశయాల సాధన దిశగా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి అడుగును ప్రజల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని వెళ్తుంది అని పేర్కొన్నారు, పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సపన దేవ్ , మాణిక్యం , గూడెం మధు , విజయ్ , మల్లికార్జున్ , పట్టణ పుర ప్రముఖులు, కుల సంఘాల సభ్యులు, మహిళలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మరియు ఎండీర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# పెద్దపులి నాగారం గ్రామంలో హైస్కూల్ లో జెండా ఆవిష్కరణ

ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్ ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని, పెద్దపులి నాగారం హైస్కూల్లో ఆవరణలో ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్ జాతీయ పతాకావిష్కరణ చేశారు.ఈ సందర్భంగా వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ %-% "తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎందరో అమరుల త్యాగాలు, సబ్బండ వర్గాల కృషి కారణమయ్యాయన్నారు. ఈ రాష్ట్ర ఫలాలను ప్రతీ పౌరుడూ అనుభవించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి" అని అభిప్రాయపడ్డారు.తెలంగాణ తొలి మరియు మలి ఉద్యమాల్లో ప్రాణత్యాగం చేసిన అమరులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ, కళాకారులు, న్యాయవాదులు, ప్రజాస్వామిక వేత్తల పాత్ర ఎంతో ప్రాధాన్యత కలిగిందని" గుర్తు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అవతరణ శుభాకాంక్షలు తెలియజేస్తూ, మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో.. ప్రధానోపాధ్యాయులతో పాటు స్కూల్ టీచర్స్ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# సూర్ణగంటి అర్జున్‌కు జన్మదినశుభాకాంక్షల వెల్లువ

మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆశీర్వాదం అభినందనలతో జన్మదిన వేడుక
బడంగుపేట, జూన్ 2 (ప్రజా గొంతుక ప్రతినిధి):



బడంగుపేట మున్సిపాలిటీ 28వ డివిజన్‌కు చెందిన మాజీ కార్పొరేటర్, బీఎంసీ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్ తన జన్మదినం సందర్భంగా సోమవారం ఉదయం మాజీ హోంమంత్రి సబితా ఇంద్రారెడ్డి నివాసానికి వెళ్లి ఆమె ఆశీర్వాదాలు పొందారు.ఈ సందర్భంగా ఆమె అర్జున్‌ను శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ "సూర్ణగంటి అర్జున్ ప్రజలతో నిత్యం దగ్గరగా మెలుగుతూ, వారి సమస్యలపై చొరవ చూపే వ్యక్తి. అభివృద్ధి పట్ల ఆయనకు ఉన్న అంకితభావం ప్రసంసనీయమైనది. అర్జున్ లాంటి యువ నాయకులు రాజకీయాల్లో నైతికతకు నిలువెత్తు నిదర్శనం," అని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని అర్జున్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అమడపురం రాజు గౌడ్ మాట్లాడుతూ "బీసీ వర్గాలకు ఆత్మవిశ్వాసాన్ని నూరిపోసే నాయకుడు అర్జున్. ప్రజల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకుని పనిచేసే శైలితో, యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు," అని అభిప్రాయపడ్డారు.జన్మదిన వేడుకల్లో బొట్టు వెంకటేష్ గౌడ్, కర్ణకోట నరేష్, ఇంద్రకంటి శ్రీనివాస్ గౌడ్, నరీమల్ల శ్రీనివాస్, కే. శ్రీహర్ష, రమేష్ బాబు, శివ, కిట్టు, మూర్తి తదితరులు పాల్గొన్నారు."అర్జున్ మరిన్ని విజయాలు సాధించి, ప్రజలకు ఇంకా సమర్థవంతమైన సేవలందించాలని" హాజరైన వారంతా ఆకాంక్షించారు.

# స్కూల్ పునర :ప్రారంభం అవుతున్న సందర్భంలో

ప్రైవేట్ స్కూల్ పనిచేసే టీచింగ్ స్టాఫ్ అడ్మిషన్ల కోసం ప్రతి పల్లె పల్లె తిరిగి మోటివేషన్ చేస్తున్నారు.
ప్రజా గొంతుక డెస్క్( జూన్ 2):



తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ స్కూళ్లు ప్రవేట్ స్కూళ్లు పు న్నారా ప్రారంభం అవుతున్న సందర్భంలో ప్రైవేట్ స్కూల్ టీచింగ్ పల్లె పల్లె తిరుగుతూ మా స్కూల్లో చేరండి అని పల్లె ప్రజలకు మోటివేషన్ చేస్తున్నారు. మరియు 5000 జీతం నుండి 8000 వేల జీతం తీసుకుంటున్న ప్రైవేటు టీచర్లు చక్కగా సమయపాలన పాటిస్తూ చక్కగా మోటివేషన్ చేస్తుంటే?మన గవర్నమెంట్ టీచర్లు మాత్రం 70 వేల నుండి 80 వేల శాలరీ తీసుకుంటున్న ప్రభుత్వ టీచర్లు ఎక్కడ కూడా పల్లెలలో ప్రభుత్వ పాఠశాలలో చేరండి అని ఎక్కడ కూడా గ్రామ ప్రజలకు మోటివేషన్ చేస్తున్నట్టు కనిపించడం లేదని ప్రజలు అంటున్నారు. అలాగే కొంతమంది ప్రభుత్వ టీచర్లు పిల్లలను ఎందుకు గవర్నమెంట్ స్కూల్లో చేర్పించడం లేదు అని అంటున్నారు. అందుకే గవర్నమెంట్ స్కూల పైన నమ్మకం లేక సామాన్య ప్రజలు ఆర్థిక పరిస్థితులు బాగా లేకపోయినప్పటికీ పిల్లలను ప్రైవేట్ స్కూల్లకు పంపు తున్నారు. దీనిపైన ప్రభుత్వం ఆలోచన చేసి ఒక చట్టం తీసుకురావాలని సామాన్య ప్రజలు కోరుతున్నారు.

# త్రివేణి లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం



ఖమ్మం నగరంలో త్రివేణి పాఠశాల యందు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు ఇతర సిబ్బందికీ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరులైన వీరులందరికీ ముందుగా శ్రద్ధాంజలి ఘటించారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తెలంగాణ ప్రగతి పథంలో నడవడానికి ఎంతో తోడ్పడుతుందని అన్నారు. తెలంగాణ సంస్కృతి సాహిత్యం వ్యవసాయం ఆర్థిక రంగాలలో అద్భుతమైన ప్రగతిని సాధించి దేశంలోనే అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రం ఉన్నత స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రం స్వీయ పరిపాలనలో దేశంలో అగ్రస్థానంలో నిలవాలని, తెలంగాణ రాష్ట్ర సాధనలో విద్యార్థుల ఉద్యోగుల పాత్ర అభినందనీయమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ

అమరుల త్యాగాలను,ఆత్మ బలిదానాలకు విముక్తి పలకాలని తెలంగాణ రాష్ట్రము ప్రకటించడం జరిగింది.సొసైటీ చైర్మన్ మొగులయ్య,మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు.

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మొగులయ్య అదేవిధంగా మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు సమక్షంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు నిర్వహించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరుల త్యాగాలను ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియా గాంధీ గుర్తించి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించినదని కొనియాడారు.తెలంగాణ రావాలని,మా పాలన మాకొస్తే బాగు చేసుకుంటామనే ఆకాంక్షతో ఎంతోమంది తమ ప్రాణాలను త్యాగం చేశారని అమరుల త్యాగాలు మరువలేనివని అన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి,తహసీల్దార్,ఎంపీడీఓ,ఏపీవో,ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు,సొసైటీ డైరెక్టర్లు, మార్కెట్ డైరెక్టర్లు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట యోధులు ఎంసిపిఐయు పోలిట్ బ్యూరో సభ్యులు

కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజా గొంతుక న్యూస్, (జూన్ 2)సూర్యాపేట:



తెలంగాణ సాయుధ పోరాట యోధులు ఎంసిపిఐయు పోలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు ఎం సిపిఐ యు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న, వస్కుల మట్టయ్య, జిల్లా కార్యదర్శి ఎ స్ కె నజీర్ తెలిపారు. జిల్లా ఆత్మకూరు ఎస్ మండలం గట్టికల్లు గ్రామంలో ఎంసిపిఐయు పోలిట్ బ్యూరో సభ్యులు భీమిరెడ్డి నరసింహారెడ్డి విగ్రహ నిర్మాణ శంకుస్థాపన చేసిన అనంతరం వారు మాట్లాడుతూ శ్రీరామ్ సాగర్ రెండవ దశ సాధన ప్రదాత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు ఎం సిపిఐ యూ పోలిట్ బ్యూరో సభ్యులు ఎర్ర జెండా ముద్దుబిడ్డ కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి మాజీ ఎంపీ విగ్రహం గట్టిగల్లు గ్రామంలో పెట్టడం కోసం గ్రామ శాఖ తీసుకున్న నిర్ణయాన్ని అభినందిస్తూ తుంగతుర్తి మండలం కరివిరాల కొత్తగూడెం గ్రామంలో ధనిక భూస్వామ్య కుటుంబంలో జన్మించిన బి.యన్ రెడ్డి గారు చిన్న వయసులో ఎర్రజెండా చేతబట్టి పేద ప్రజల కోసం పోరాటం చేశారని రెండుసార్లు ఎమ్మెల్యేగా మూడుసార్లు ఎంపీగా ప్రజలు గెలిపించు కున్నారని పార్లమెంట్ అసెంబ్లీ లలో ప్రజల కోసం నిత్యం పోరాటాలు నిర్వహించి శ్రీరామ్ సాగర్ రెండో దశ కాలువను సాధించారని అన్నారు. రామన్నపేట నుండి నడికుడి వరకు రైలు మార్గాన్ని సాధించిన గొప్ప పోరాట యోధుడు చిన్న వయసులో భూమి భుక్తి విముక్తి వెట్టిచాకిరి కి వ్యతిరేకంగా ఎర్రజెండా చేతబట్టి పేద ప్రజల విముక్తి కోసం పోరాటం చేసిన కమ్యూనిస్టు నాయకుల్లో కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి అగ్రగన్యుడుఆ పోరాట వీరుడి విగ్రహం ఎంతో చరిత్ర ఉన్న ఆత్మకూరు మండలం గట్టిగల్లు గ్రామంలో నిర్మించడం వారి త్యాగాలను నేటి తరానికి ఆదర్శమని అన్నారు.కామ్రేడ్ బి ఎన్ గారు నాగారం నుండి రెండుసార్లు శాసనసభకు మిర్యాలగూడ పార్లమెంటు నుండి మూడుసార్లు ప్రజలు కామ్రేడ్ బీఎన్ ఎన్నుకున్నారని పుట్టింది అగ్రకులం లో నైనప్పటికీ దళిత కులాలను పల్లకి మోసే బోయులు గా ఉండరాదని దళిత బహుజనులకు రాజ్యాధికారం చేపట్టాలని సామాజిక న్యాయం కోసం ప్రజలను చైతన్యపరిచిన మహా నాయకుడు కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి 100 ఎకరాల భూస్వామ్య కుటుంబంలో పుట్టిన కామ్రేడ్ బిఎన్ పది లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచిన గొప్ప కమ్యూనిస్టు వీరుడు అని చెప్పారు. ఆ వీరుని విగ్రహం గట్టిగల్లు గ్రామంలో నిర్మించడం చాలా అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చు కోటయ్య, మోరపాక ఉగ్రయ్య, లింగంపల్లి ఓంకార్, మాజీ సర్పంచ్ మడ్డి వెంకన్న, జూకంటి రమేష్, గుండు లింగయ్య, బచ్చు రాములు, ఇమ్మానియేల్, తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపుల దందా: అక్రమార్కులకు అధికారుల అండ?

ప్రజా గొంతుక న్యూస్ జూన్ 2/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



చుంచుపల్లి మండలం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చుంచుపల్లి మండలం పరిధిలోని రుద్రంపూర్, గౌతంపూర్, ధన్‌బాద్ పంచాయతీలలో విచ్చలవిడిగా సాగుతున్న బెల్ట్ షాపుల దందా ప్రజల ఆందోళనకు కారణమవుతోంది. అక్రమంగా మద్యాన్ని విక్రయిస్తూ సామాజిక అశాంతికి కారణమవుతున్న ఈ బెల్ట్ షాపులను అరికట్టాల్సిన అధికారులు, వ్యాపారులకు అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు తీవ్రమవుతున్నాయి.ప్రజాగ్రహం, అధికారుల నిర్లక్ష్యం:స్థానికులు వ్యక్తం చేస్తున్న ఆవేదన ప్రకారం, ఈ బెల్ట్ షాపుల వల్ల గ్రామాలలో శాంతి భద్రతల సమస్యలు తలెత్తుతున్నాయి. యువత, కార్మికులు సులభంగా మద్యం లభించడంతో వ్యసనాలకు బానిసలవుతున్నారని, ఇది కుటుంబాలలో కలహాలకు, ఆర్థిక ఇబ్బందులకు దారితీస్తోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహిళలు, పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇంటి వద్దకే మద్యం సరఫరా అవుతుండటంతో అరికట్టలేని పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు.ఈ అక్రమ మద్యం దందాను అరికట్టాలని ప్రజలు అనేకసార్లు అధికారులకు మొరపెట్టుకున్నా, ఫిర్యాదు చేసినా ఫలితం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులే సిండికేట్ వ్యాపారులకు సహకారం అందిస్తున్నట్లు బహిరంగంగానే చర్చ జరుగుతోంది. ఎక్సైజ్ శాఖతో పాటు, స్థానిక పోలీసు యంత్రాంగం కూడా ఈ వ్యవహారంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న తీరుపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అధికారుల పాత్రపై అనుమానాలు:బెల్ట్ షాపులు చట్టవిరుద్ధమని తెలిసినప్పటికీ, వాటి సంఖ్య రోజురోజుకు పెరిగిపోవడం అధికారుల చిత్తశుద్ధిపై అనుమానాలకు తావిస్తోంది. కళ్లెదుటే అక్రమ వ్యాపారం జరుగుతున్నా, ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక అధికారుల మౌన సమ్మతి, ఆర్థిక ప్రయోజనాలు ఉన్నాయనే వాదన బలంగా వినిపిస్తోంది. స్థానిక ప్రజలు పలుమార్లు ఆందోళనలు చేపట్టినా, నిరసనలు తెలిపినా, అధికారులు మాత్రం మొక్కుబడిగా తనిఖీలు చేసి చేతులు దులుపుకుంటున్నారని విమర్శలు ఎదుర్కొంటున్నారు."బెల్ట్ షాపులను నియంత్రించాల్సింది అధికారులే. కానీ వారే ఈ దందాను ప్రోత్సహిస్తున్నట్లుంది. గ్రామాలలో రోజురోజుకు శాంతి కరువవుతోంది," అని ఒక గ్రామస్థుడు ఆవేదన వ్యక్తం చేశారు.అక్రమ మద్యం వల్ల ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి పడుతున్నప్పటికీ, ఈ దందాను అరికట్టడంలో ఎక్సైజ్ శాఖ విఫలమైందన్న విమర్శలున్నాయి. కేవలం చిన్నస్థాయి విక్రేతలపై చర్యలు తీసుకుని, వెనుక ఉన్న అసలు సూత్రధారులను, సిండికేట్‌లను పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.పర్యవసానాలు, భవిష్యత్తు:అధికారుల ఈ నిర్లక్ష్యం, నిమ్మకు నీరెత్తిన వైఖరి కొనసాగితే, ఈ బెల్ట్ షాపుల దందా మరింత పెరిగి, సమాజంపై తీవ్ర దుష్ప్రభావం చూపుతుందని నిస్సందేహంగా చెప్పవచ్చు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చుంచుపల్లి మండలం, ముఖ్యంగా రుద్రంపూర్, గౌతంపూర్, ధన్‌బాద్ పంచాయతీలలో నెలకొన్న ఈ పరిస్థితిపై ఉన్నతాధికారులు తక్షణమే దృష్టి సారించి, అక్రమ బెల్ట్ షాపులను మూసివేయడంతో పాటు, వాటికి అండగా నిలుస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే, ప్రజాగ్రహం మరింత పెరిగి, శాంతిభద్రతల సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.



# ప్రభుత్వ బాలుర వసతి గృహంలో ప్రవేశాలకు ధరఖాస్తుల ఆహ్వానం.

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

జగిత్యాల జిల్లా రాయికల్ షెడ్యూల్ కులాల బాలురవసతిగృహం లో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కే రాజ్ కుమార్ గారి ఆదేశాల మేరకు అర్హులైన బాలురు అడ్మిషన్ పొందుటకు దరఖాస్తు చేసుకోవాలని వసతి గృహ సంక్షేమ అధికారి రాగుల రాజ్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 3వ తరగతి నుంచి 10 వ తరగతి చదువుతున్న బాలురు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు. వసతి గృహంలో నోటు పుస్తకాలు,స్టడీ మెటీరియల్, బెడ్ షీట్స్, నాలుగు జతల డ్రస్సులు, 10వ తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులు, ప్రతి విద్యార్థికి నెలకు మూడవ తరగతి నుంచి ఏడవ తరగతి వరకు 150 రూపాయలు మరియు ఎనిమిదవ తరగతి నుంచి పదవ తరగతి వరకు 200 రూపాయలు సబ్బుల బిల్లుల రూపంలో ఉచితంగా అందించబడును అన్నారు. వసతి గృహంలో టీవీ,గీజర్, బంకర్ బెడ్స్ పరుపులు,ప్యూరిఫైడ్ వాటర్ సౌకర్యం కలదని నాణ్యమైన రుచికరమైన భోజన వసతితో పాటు స్కాలర్షిప్ సౌకర్యం కూడా కల్పించబడినది అని తెలిపారు. ఇతర వివరాలకు వసతిగృహం లో నేరుగా సంప్రదించాలని లేదా 9849399243 కు సంప్రదించాలని కోరారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన పిఏసిఎస్ పాండుయాదవ్

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మహేశ్వరం మండల పిఏసిఎస్ కేంద్ర కార్యాలయ ఆవరణలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ దేవరంపల్లి.వెంకటేశ్వర్ రెడ్డితో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించిన పిఏసిఎస్ చైర్మన్,రంగారెడ్డి జిల్లా డీసీఎంఎస్ డైరెక్టర్ మంచే.పాండు యాదవ్ లికార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్లు కాడమోని ప్రభాకర్,పోల్కం బాలయ్య,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మునగపాటి నవీన్,మాజీ సర్పంచ్ బండారు లింగం,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉద్యమ కారుడు దిద్దేల అశోక్ ముడిరాజ్,ఆంజనేయులు గౌడ్ ,శివ,గణేష్,రాఘవేందర్,బాబయ్య తదితరులు పాల్గొన్నారు





# సదాశివ నగర్ మండలానికి నూతన తాసిల్దార్ గా సత్యనారాయణ

కామారెడ్డి/సదశివానగర్. ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్



కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల కేంద్రంలో నూతన తాసిల్దార్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన సత్యనారాయణ. సదాశివ నగర్ తాసిల్దారిగా విధులు నిర్వహించిన గంగాసాగర్ బీబీపేట్ కు బదిలీ కాగా బిబిపేట్ లో తాసిల్దారిగా విధులు నిర్వహించి సత్యనారాయణ. బదిలీపై సదాశివ నగర్ మండల్ కి తాసిల్దారిగా సత్యనారాయణ వచ్చారు సదాశివ నగర్ కు బదిలీపై వచ్చిన తాసిల్దార్ సత్యనారాయణకు రెవెన్యూ డిపార్ట్మెంట్ స్వాగతం పలికారు రెవెన్యూ సదస్సులు ప్రారంభానికి ముందు తాసిల్దారుల బదిలీలు జరిగాయి

# రామారెడ్డి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవవేడుకలు

రామారెడ్డి. ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్.



ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పడిగేల శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగినది తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ పోతునూరి ప్రసాద్ బిఆర్ఎస్ మాజీ మండల ప్రధాన కార్యదర్శి ల్యగల మైపాల్, దుబ్బాక లక్ష్మణ్, నోముల లింగం, వడ్ల రమేష్ అన్న, దొడ్ల అంజన్న రాదు పాల్గొనడం జరిగింది

## డాక్టరేట్ అవార్డు గ్రహీతను సన్మానించిన
# యువజన సంఘాల సభ్యులు

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



సామాజిక సేవా విభాగంలో ఇటీవల టొలాసా అమెరికా యూనివర్సిటీ డాక్టరేట్ అవార్డు ప్రదానం చేయగా అవార్డు గ్రహీత డాక్టర్ కాయితి శంకర్ ను ధర్మాజీపేట యువజన సంఘాల సభ్యులు సోమవారం ధర్మాజీపేట గ్రామపంచాయతీ భవనంలో శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మాజీ ఉపసర్పంచ్ పాలకుర్తి వెంకటేష్ మాట్లాడుతూ సమాజ సేవలో నిరంతరం చేసిన కృషికి కాయితి శంకర్ కు డాక్టరేట్ అవార్డు రావడం గ్రామానికే గర్వకారణమని అన్నారు ఆయన చేసిన కృషి కి తగిన గుర్తింపు లభించిందని ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు డా: మ్యాకల వినోద్, రమేష్,



# సౌకర్యాలు కల్పించడం అభినందనీయం

మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు

ప్రభుత్వాసుపత్రిలో వైద్య సేవలకు వచ్చే రోగులకు సౌకర్యాలు కల్పించడం అభినందనీయమని మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు అన్నారు. సోమవారం రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ కాటి పెల్లి రాంరెడ్డి అందించిన స్టాండ్ ఫ్యాన్,తాటిపాముల వెంకటి కుమారులు అందించిన వీల్ చెర్ ను హాస్పిటల్ కు అందించారు. అనంతరం దాతలను వైద్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ డాక్టర్ వోడ్నాల శశికాంత్ రెడ్డి,వైద్యులు వోడ్నాల రజిత,అనిల్, శ్రీకాంత్,లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్,మాజీ జడ్ సీలు మ్యాకల రమేష్,బత్తిని భూమయ్య, ప్రధాన కార్యదర్శి కడుకుంట్ల నరేష్,కోశాధికారి కట్ల నర్సయ్య,లయన్స్ సభ్యులు ఏద్దండి దివాకర్, కట్కాకం కళ్యాణ్, కొత్తపెల్లి రంజిత్,బొడగం అంజిరెడ్డి,బెక్కం తిరుపతి,సాంబారు శ్రీనివాస్,ల్యాబ్ టెక్నీషియన్ మోసారపు సంతోష్,స్టాఫ్ నర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆవిర్భావ సంబరాలు
# కళాకారుల కన్నీళ్లు

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



తెలంగాణ తెచ్చుకుని 11 ఏళ్లు గడిచిన రాష్ట్ర సాధన కోసం ఎన్నో ధూంధాం వేదికలపై పాటలు పాడి దీక్షలు చేసి కాలికి గజ కట్టుకొని రాష్ట్ర సాధన పోరులో ముందు వరుసలో ఉండి కొట్లాడిన మా ఉద్యమ కళాకారులకు కన్నీళ్లే మిగిలాయి. రాష్ట్ర సాధనలో చదువును భార్య పిల్లలను అందర్నీ వదిలి సమయాన్ని కోల్పోయాము పాటే ప్రాణంగా ఆటే ఊపిరిగా బ్రతుకుతున్నాము. మాలాంటి వాళ్లకు తెలంగాణ రాష్ట్రం వస్తే బ్రతుకు బాగుపడుతుందని ఎన్నో కలలు కంటే ఇప్పటికి కూడా ఆదుకునే వారు కరువయ్యారు. కొందరికి సంబరం అయితే ఎందరికో బాధని కలిగిస్తుంది. ఇకనైనా ఉద్యమ కళాకారులను ఆదుకోవాలని కోరుతున్నాను. మరియు చాలామంది కుటుంబాన్ని పోషించుకోలేని పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందుల్లో ప్రాణాలను కోల్పోయారు. అటువంటి పరిస్థితి మరొక ఉద్యమ కళాకారులకు రావద్దని ఆవేదన మరియు ప్రతి నియోజకవర్గం మండలంలో ఉద్యమ కళాకారులకు వచ్చే ఇందిరమ్మ ఇల్లు మరియు రాజు వికాసం లోన్ అందరికీ మంజూరు చేయవలసిందిగా స్థానిక అధికారులు నాయకులు ఆదుకోవాల్సిందిగా తెలంగాణ ఉద్యమ కళాకారులు జగిత్యాల జిల్లా అధ్యక్షులు గంగాధర్ నాయక్ కోరారు

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేత కాడమోని ప్రభాకర్

పిఏసిఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగుల దో నా తండా పరిధిలోని దయ్యాల గుండు లో...మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి ఆదేశానుసారం మహేశ్వరం మండలం నాగులదోన తాండ గ్రామపంచాయతీ పరిధిలోని దయ్యాల గుండు తాండాకు చెందిన రమావత్ నికిత తండ్రి రామావత్ గోపాల్ నాయక్ కి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును స్థానిక మాజీ సర్పంచ్ మేగావత్ రాజు నాయక్ సుచనలతో ఉప సర్పంచ్ రమావత్ దేవేందర్ నాయక్ తో కలిసి చెక్కును అందజేసిన మహేశ్వరం మండల పిఏసిఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్..కార్యక్రమంలో వద్ది శ్రీనివాస్,గోపాల్ తదితరులు ఉన్నారు

# ప్రణాళికతో చదవాలి... ఫలితాలు సాధించాలి...!

...విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయం.మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు
..రిటైర్డ్ ప్రిన్సిపాల్ డా. చెన్న అనంతం ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



విద్యార్థులు,యువత ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలంటే విద్య ఒక్కటే మార్గమని అలాంటి విద్యను ప్రణాళికతో చదివితే ఫలితాలు సాధించవచ్చని మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు,రిటైర్డ్ ప్రిన్సిపాల్ డా. చెన్న అనంతం అన్నారు. ఆదివారం రాయికల్ పట్టణం పద్మశాలి కళ్యాణ మండపంలో 2024-25 విద్యా సంవత్సరం ఇటీవల ప్రకటించిన 10వ తరగతి,ఇంటర్మీడియట్, మెడిసిన్, ఇంజనీరింగ్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన 72 మంది పద్మశాలి విద్యార్థులను పద్మశాలి,"పోపా" సంఘం ఆధ్వర్యంలో నగదు ప్రోత్సాహంతో పాటు,ప్రశంస పత్రం అందించి ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు అతిథులను,విద్యార్థుల తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోవాలని ఆ దిశగా ఇప్పటి నుండే కృషి చేయాలని సూచించారు. తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను వృధా చేయకుండా కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు వారికి ఇష్టం ఉన్న రంగాన్ని ప్రోత్సహించి విజయం సాధించేలా తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు తోడ్పాటు అందించాలని సూచించారు. విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహిస్తున్న పద్మశాలి,"పోపా" సంఘాలను,దాతలు డా. చెన్న అనంతం,మచ్చ గంగాధర్,తాటిపాముల మల్లిఖార్జున్,దాసరి రామస్వామి,దాసరి కృష్ణహరి,మోర హన్మండ్లు,తుమ్మ సదశివ్,ఎలిగెట్టి రాజకిశోర్,గుట్ట సత్యనారాయణ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాయికల్ పోపా అధ్యక్షులు ఎలిగెట్టి రాజకిశోర్,గుట్ట సత్యనారాయణ,జిల్లా అధ్యక్షులు కొక్కుల రాజేష్,ప్రధానకార్యదర్శి దండె గోవర్ధన్, జిల్లా కార్యవర్గ సభ్యులు కస్తూరి శ్రీధర్, అసోసియేట్ అధ్యక్షులు యం.ఇ.ఒ. శ్రీపతి రాఘవులు,కోరుట్ల హెల్త్ ఆర్గనైజేషన్ సభ్యులు పోపా ఉపాధ్యక్షులు కటుకం భూమేశ్వర్,ఉపాధ్యక్షులు,పోపా మజీ అధ్యక్షులు సింగని రాందాస్, పోపా సభ్యులు చిలివేరి విజయ్, తాటిపాముల రమేష్,పద్మశాలి సేవ సంఘం ప్రధానకార్యదర్శి మామిడాల లక్ష్మినారాయణ, ఉపాధ్యక్షులు శ్రీరాముల సత్యనారాయణ, యువజన సంఘం అధ్యక్షులు సామల్ల సతీష్, మహిళ సంఘం అధ్యక్షురాలు బోగ హన్మక్క తదితరులు పాల్గొన్నారు.



# సబ్సిడీపై జీలుగ విత్తనాలు పంపిణీ

ప్రజాగొంతుక,చౌడాపూర్:రైతులకు సబ్సిడీపై జీలుగ విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు చౌడాపూర్ మండల వ్యవసాయ శాఖ అధికారి పరిమళ అన్నారు. సోమవారం మండల పరిధిలోని మరికల్ గ్రామంలో సబ్సిడీపై జీలుగ,జనుము విత్తనాలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ శాఖ అధికారి పరిమళ,ఏఎంసి వైస్ చైర్మన్ రామ్మోహన్ శర్మ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్,మండల ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి,ఏఈఓలు భావన,వంశీ,విశ్వనాథం,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటయ్య గౌడ్,మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు గోపాల్ నాయక్,మండల సీనియర్ నాయకులు రాజేందర్ రెడ్డి,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# మందిపాల్ యువతికి పుస్తె మెట్టెలు అందజేత

ప్రజా గొంతుక,చౌడాపూర్:చౌడాపూర్ మండల పరిధిలోని మందిపాల్ గ్రామానికి చెందిన ముద్దంగుల నర్సమ్మ,యాదయ్య దంపతుల కుమార్తె శిరీషకు ఈనెల 5 వ తేదీన వివాహం నిశ్చయమైంది..మందిపాల్ గ్రామ కాంగ్రెస్ యువ నాయకులు సుగంశెట్టి మహేష్ సహకారంతో, విషయం తెలుసుకున్న హైదరాబాద్ గాయత్రినగర్ శివబిల్డర్స్ యజమాని కటకం వాసు, శ్వేత, దంపతులు యువతిని వారి ఇంటికి పిలిపించి పుస్తె మెట్టెలు,చీర అందించారు..పేద కుటుంబాలకు చెందిన యువతులు,అవసరమున్న వారి వివాహానికి మా వంతు సహకారం ఎల్లప్పుడు అందిస్తున్నామని వాసు దంపతులు తెలిపారు. ఈ కార్యక్రమం లో మహేష్,సాయి,కేశవులు,చెన్నయ్య, లడ్డు,శ్రీను యువతి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## నిరుపేదల ఇంటి కలను నెరవేర్చిన
# కాంగ్రెస్ ప్రభుత్వం....

### బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం నిరుపేద ప్రజల సొంత ఇంటి కలను ఇందిరమ్మ ఇండ్లతో కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేస్తుందని కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో బచ్చన్నపేట మండలానికి చెందిన లబ్ధిదారులకు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల పత్రాలను వారికి అందజేశారు. పత్రాలు అందుకున్న ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇది పేద ప్రజల ప్రభుత్వమని, సంక్షేమ పథకాలు ప్రతి పేదవారికి నేరుగా అందుతాయని తెలియజేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ ఒక్క నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందలేదని, ఒక్కరికి కూడా ఇల్లు ఇవ్వలేకపోయారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు నిరంతర ప్రక్రియ అని తెలియజేశారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మల్లికార్జున్, మాసాపేట రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధి కోసం కృషి

ప్రజాగొంతుక,చౌడపూర్:తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర పాలనలో ఆగమైన తెలంగాణను అభివృద్ధి చేసి,అనతి కాలంలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీ ది.తెలంగాణ మరింత ప్రగతిని సాధించాలి.సకలజనుల జీవితాలు సుఖ సంతోషాలతో నిండాలి.ప్రజల జీవన విధానం గుణాత్మకంగా సాగే దిశగా ప్రభుత్వం పాలన ఉండాలి అనిసుధాకర్ రెడ్డి పేర్కొన్నారు.ఎన్నో త్యాగాల తో సాధించుకున్న తెలంగాణను అన్ని రంగాల్లో పటిష్ట పరుచుకుంటూ సమర్థవంతంగా పాలనను అందించిన పదేండ్ల స్వయంపాలనకాలం దేశానికి అభివృద్ధి సంక్షేమ రంగాల్లో తెలంగాణను ఒక రోల్ మోడల్గా నిలిపిందన్నారు.సకల జనుల సంక్షేమాన్ని కొనసాగిస్తూ,సమస్త రంగాల్లో ప్రగతిని సాధిస్తూపదేండ్ల అనతికాలంలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపిన ఘనత కెసిఆర్ కే దక్కుతుంది.అన్ని వర్గాల ప్రజల జీవన విధానం మరింత గుణాత్మకంగా సాగే దిశగా పాలనా ప్రాధాన్యతలను ఎంచుకొని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు.నూతనంగా చౌడాపూర్ మండలం ఏర్పాటు కావడానికి పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అహర్నిశలు కష్టపడి నూతన మండలం గా చౌడాపూర్ ని ఏర్పాటు చేశారని అన్నారు.వివిధ కార్యాలయాలకు అందుబాటులో సొంత భవనాలు ఆయా శాఖలకు అందించాలని అన్నారు.మండల కేంద్రానికి కేటాయించబడిన కేజీబీవీ పాఠశాలకు సొంత భవనం నిర్మించాలని,మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలి.ఇందిరమ్మ ఇల్లు అర్హులకు కాకుండా కేవలం కాంగ్రెస్ నాయకులకు ఇవ్వడం సరికాదు,నిజమైన అర్హులను గుర్తించాలని అన్నారు.




# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాగొంతుక న్యూస్ సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని తడకల్ గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు తడ్కల్ గ్రామంలో బి ఆర్ ఎస్ జెండా ఆవిష్కరించారు అనంతరం వాళ్ళు మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమే తెలంగాణ అని అన్నారు తెలంగాణ కోసం ఎంతోమంది బలిదానం చేసుకున్నారని వల్ల త్యాగమే మనం ఇపుడు అనుభవిస్తున్న తెలంగాణ అని అన్నాడు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి కోట లలిత ఆంజనేయులు , మాజీ సర్పంచ్ పండరినాథ్ రావు మాజీ ఎంపీటీసీ పొగకుల శ్రీకాంత్ మాజీ కొఆప్షన్ మెంబర్ హమాద్ యువ నాయకుడు సోలంకర్ రాజ్ కుమార్ , శ్యా%శీ% రావు పటేల్ , బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రూమ్ నెంబర్ 224 నందు పి.డి హౌసింగ్ కార్యాలయం ప్రారంభించిన...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంజిల్లాలోని పైలెట్ గ్రామాలలో మొదటి విడత మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రూమ్ నెంబర్ 224 నందు పి.డి హౌసింగ్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని చేపట్టిందని, ఈ పనులను పర్యవేక్షించేందుకు తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయం పెద్దపెల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మొదటి అంతస్తు రూమ్ నెంబర్ 224 నందు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద గ్రామాలలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఇండ్ల నిర్మాణ పనుల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్ డేట్ చేయాలని అన్నారు. మొదటి విడత పైలట్ గ్రామాల్లో మంజూరు చేసిన ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం అయ్యేలా సంబంధిత లబ్ధిదారులను మోటివేట్ చేయాలని అన్నారు.రెండవ విడత క్రింద మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు ప్రొసీడింగ్స్ పంపిణీ చేసిన లబ్ధిదారులకు పంచాయతీ కార్యదర్శుల సహకారంతో నిర్మాణ పనులకు మార్కింగ్ చేయాలని, లబ్ధిదారుల ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా వారికి ప్రభుత్వం నుంచి త్వరగా బిల్లులు అందే విధంగా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, ప్రాజెక్ట్ డైరెక్టర్ హౌసింగ్ రాజేశ్వర్, ఏఈ, హౌసింగ్ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడేసీనియర్ జర్నలిస్ట్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు



ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన చిక్కిరి. పూజ శ్రీకాంత్ దంపతులకు పెళ్లిరోజు శు భాకాంక్షలు మీడియా మిత్రులకు ఎప్పుడు అందుబాటులో ఉండి సలహాలు అందజేస్తూ.. తనదైన ఒక ముద్ర వేస్తూ.. మహేశ్వరం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులుగా.. మాదిగ జన చైతన్య సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ప్రస్తుతం తెలంగాణ అసైన్డ్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా మరియు టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర నాయకులుగా.. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించినటువంటి వ్యక్తి చిక్కిరి పూజ శ్రీకాంత్ దంపతులకు.. పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ అలాగే ఆ యొక్క భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ... మీడియా మిత్రులు.. శుభాకాంక్షలు తెలియజేయవారు పద్మారావు మున్నూరు కాపు అన్వేషణ తెలుగు దినపత్రిక , మహేష్ గౌడ్ హైదరాబాద్ ఎస్టేట్ తెలుగు దినపత్రిక రాయల్ పోస్ట్ తెలుగు దినపత్రిక ప్రజా తీర్పు తెలుగు దినపత్రిక యాదగిరి. అలాగే పోలీస్ నిఘా కిరణ్ తో సహా మీడియా మిత్రులు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం:

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు

స్వాతంత్రం సిద్ధించిన పిమ్మట
స్వార్థపరులు సాగించిన దాష్టికం
చాలీచాలని బ్రతుకు జీవనం
నిజాము నిరంకుశత్వానికి
నికార్సైన సమాజాన్ని చూడలేక
వేల వేల పోతున్న
తెలంగాణ సమాజం
భాషపై యాసపై జీవన విధానంపై
కష్టార్జితాన్ని భాష పేరు మీద
బాగోగులకు నోచుకోలేక
బరిగీసి నిలిచిన భావం
బలిదానాలకు నెరవని ధైర్యం
మూకుమ్మటి సమాజం
మొక్కవోనీ ధైర్యంతో
గడప గడప కదిలిన
పాలన పేరుతో వనరుల ధ్వంసంపై
హేళనల మధ్య నిట్టూరుస్తున్న
పోలీస్ దమనకాండని ఎదిరించి
కుళ్ళు కుతంత్రాల రాజకీయాలకు
కుల్లబోదుచుకున్న నా ప్రాంతం
ఉద్యోగుల ఉద్యమం తీరు
విద్యార్థుల వీరత్వం పోరు
కవుల మేలుకొలుపు దారి
మేధావుల మేలైన ఆలోచనలు
రాజకీయ నాయకుల రణరంగం
అగ్గి రాజేసిన గెలిచినా
అకుంఠిత శ్రమతో నిలిచిన
ఉస్మానియా విద్యార్థుల పోరాటం
మానవ హక్కులు వెలిగించిన
మానవ స్ఫూర్తి నివ్వరపోయేలా
నినదించిన కార్యక్రమాలు
జయశంకర్ సార్ జీవిత త్యాగం
గద్దర్ అన్న గమనం గొప్పలు
అందెశ్రీ అద్భుత గీతం
కాళోజీ రగిలించిన కసి
సకల జనుల సమ్మె సంధించిన
నెక్లెస్ రోడ్డున మానవహారం
వంటావార్పు రైలు రోకో
అమరుల ఆత్మ బలిదానం
అంతిమల ఫలితం జనించిన
జూన్ రెండున జరుపుకోనున్న
అవతరణ వేడుకలు రాష్ట్రం అంతట
రగిలిన స్ఫూర్తి మిగిలేలా
రాష్ట్రం రాశులతో రంజిల్లాలని
రాసిన మలిదశ ఉద్యమ
అంతరంగం అందిస్తున్న పదాలు!!

ఇట్లు,
రేఖల ప్రభాకర్
డి ఈ ఈ



## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు




ప్రజా గొంతుక న్యూస్// బోనకల్ ప్రతినిధి మంద అశోక్మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ పెద్దలతో కలిసి బీపీ నాయక్ పాల్గొన్నారు. పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి జాతీయ పతాకావిష్కరణ చేశారు. మాజీ గ్రామ సర్పంచ్ సైదా నాయక్, గ్రామ పెద్దలు, రాజకీయ నాయకులతో కలిసి తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బండి వెంకటేశ్వర్లు, మరీదు శ్రీను, సిపిఎం పార్టీ గ్రామ అధ్యక్షులు ఉప్పర శ్రీను, బిజెపి నాయకులు గుగులోత్ నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోతు వేణు గోపాల్, మల్లెల ఉపేందర్, గంగుల గోపి,గుగులోత్ చందు,గంగుల శ్రీను, అన్నెపాక అరుణ్, ఆత్మకూరి నాగేశ్వరరావు పంచాయతీ సిబ్బంది తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## తిరుమలయపాలెం మండలంలో మంత్రి పొంగులేటి పర్యటన

### - పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

తిరుమలాయపాలెం ప్రజా గొంతుక న్యూస్ : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తిరుమలాయపాలెం మండలంలో సోమవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా రఘునాథపాలెం గ్రామంలో బీటీ రోడ్డు, సీసీ రోడ్డు, సైడ్ డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రాజారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన మద్ది ఉపేందర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. గోల్ తండా, దమ్మాయిగూడెం గ్రామాల్లో బీటీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గోపాలపురంలో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి నల్లమల ప్రతాప్ భార్య చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. కొక్కిరేణి గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి, సీసీ రోడ్డు, బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సభలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఆవశ్యకతను ప్రజలకు వివరించారు.

## ప్రజల చిరకాల స్వప్నం తెలంగాణ ఆవిర్భావం..

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రం గ్రామ పంచాయతీలో ఇంచార్జి ఎంపీవో,కార్యదర్శి భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు నిర్వహించినారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్ర వలస పాలనను వ్యతిరేకించి తొలిదశ ఉద్యమం నుండి మలిదశ ఉద్యమం వరకు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేసి అమరులైన అమరవీరులందరికి ఉద్యమ జోహార్లు అర్పించారు.డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి మాట్లాడుతూ మలి దశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసపడుతున్న సమయంలో 1200 మంది విద్యార్థుల ఆత్మ బలిదానాలు చూసి చలించిపోయి తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నం అయినటువంటి ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించిన సోనియమ్మకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నా మన్నారు..దొరపాలన నుండి విముక్తి పొందామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆనందం,మాజీ వార్డు సభ్యులు మోత్కూర్ వెంకటేష్,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు,గ్రామ పంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ కార్యదర్శిగా భాస్కర్ గౌడ్



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కులకచర్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇంచార్జి ఎంపిఓ భాస్కర్ గౌడ్ కు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవంను పురస్కరించుకొని ఉత్తమ ఉద్యోగి అవార్డు జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ చేతులమీదుగా,పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి,మరియు తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి చేతులమీదుగా అందుకోవడం జరిగింది.

## నేడు మహమ్మదాబాద్ మండలానికి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి రాక



మహమ్మదాబాద్ జూన్ 2 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలంలోని సంగయ్యపల్లి గ్రామానికి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ తమన్నా గారి రామ్మోహన్ రెడ్డి రానున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కేఎం నారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు జరిగే భూభారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో భాగంగా హాజరుకానున్నారని రైతులు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



## సూర్ణగంటి అర్జున్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగుపేట మున్సిపాలిటీ 28వ డివిజన్‌కు చెందిన మాజీ కార్పొరేటర్, బీఎంసీ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్ తన జన్మదినం సందర్భంగా సోమవారం ఉదయం మాజీ హోంమంత్రి సబితా ఇంద్రారెడ్డి నివాసానికి వెళ్లి ఆమె ఆశీర్వాదాలు పొందారు.ఈ సందర్భంగా ఆమె అర్జున్‌ను శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ "సూర్ణగంటి అర్జున్ ప్రజలతో నిత్యం దగ్గరగా మెలుగుతూ, వారి సమస్యలపై చొరవ చూపే వ్యక్తి. అభివృద్ధి పట్ల ఆయనకు ఉన్న అంకితభావం ప్రసంసనీయమైనది. అర్జున్ లాంటి యువ నాయకులు రాజకీయాల్లో నైతికతకు నిలువెత్తు నిదర్శనం," అని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని అర్జున్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారుఈ సందర్భంగా అమడపురం రాజు గౌడ్ మాట్లాడుతూ "బీసీ వర్గాలకు ఆత్మవిశ్వాసాన్ని నూరిపోసే నాయకుడు అర్జున్. ప్రజల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకుని పనిచేసే శైలితో, యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు," అని అభిప్రాయపడ్డారు.జన్మదిన వేడుకల్లో బొట్టు వెంకటేష్ గౌడ్, కర్ణకోట నరేష్, ఇంద్రకంటి శ్రీనివాస్ గౌడ్, నరీమళ్ల శ్రీనివాస్, కే. శ్రీహర్ష, రమేష్ బాబు, శివ, కిట్టు, మూర్తి తదితరులు పాల్గొన్నారు."అర్జున్ మరిన్ని విజయాలు సాధించి, ప్రజలకు ఇంకా సమర్థవంతమైన సేవలందించాలని" హాజరైన వారంతా ఆకాంక్షించారు.

## అమరుల ఆశయాలను సాధిద్దాం




కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్ పూర్ గ్రామ పంచాయతీలో కార్యదర్శి సంతోష్ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు నిర్వహించినారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ఆంధ్ర వలస పాలనను వ్యతిరేకించి తొలిదశ ఉద్యమం నుండి మలిదశ ఉద్యమం వరకు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేసి అమరులైన అమరవీరులందరికి ఉద్యమ జోహార్లు అర్పించారు.తర్వాత మాజీ సర్పంచ్ పడేగల్ల లక్ష్మీ ఆనంద్ మాట్లాడుతూ మలి దశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసపడుతున్న సమయంలో 1200 మంది విద్యార్థుల ఆత్మ బలిదానాలు చూసి చలించిపోయి తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నం అయినటువంటి ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించిన సోనియమ్మకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నా మన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల ముఖ్య నాయకులు,మాజీ వార్డు సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు




ప్రజా గొంతుక న్యూస్// బోనకల్ ప్రతినిధి మంద అశోక్మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి పాల్గొని జాతీయ పతాకావిష్కరణ చేశారు. మాజీ గ్రామ సర్పంచ్ సైదా నాయక్, గ్రామ పెద్దలు, రాజకీయ నాయకులతో కలిసి తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కొలా రాజేశ్వరి మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ శుభ సందర్భంలో మన రాష్ట్రం యొక్క సంస్కృతి, చరిత్ర, ప్రజల ఐక్యతను గుండెల్లో నింపుకుందాం. తెలంగాణ అభివృద్ధి, సౌభాగ్యాలతో సరికొత్త శిఖరాలను అధిరోహించాలని ఆశిద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిద రాజకీయ పార్టీల, వామపక్ష పార్టీ,కుల సంఘ నాయకులు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



గండీడ్ జూన్ 2 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలంతెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం రెడ్డిపల్లి గ్రామంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో, ప్రభుత్వ పాఠశాలలో, జాతీయ జెండా ఎగరవేసి తెలంగాణ విశిష్టతను వివరించారు.ఈ కార్యక్రమంలో. స్పెషల్ ఆఫీసర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి శోభ, భగవంతు రెడ్డి, బిస్ కృష్ణారెడ్డి, గాజుల ఆంజనేయులు, పల్లె మహిపాల్ రెడ్డి, పల్లె శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, లక్ష్మయ్య టీచర్, సెల్ ఫోన్ సాయిలు, అంగన్వాడి టీచర్ శంకరమ్మ, కేశవులు, జోగు చెన్నయ్య, గాజుల సాయిలు, గ్రామ యువకులు గ్రామ పెద్దలు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు